# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5 సంచిక -09 కృష్ణా/విజయవాడ సెప్టెంబర్ - 2024 పేజీలు - 36 రూ.20.00




## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు


పాఠశాల విద్య కమీషనర్ శ్రీ విజయరామరాజు గారికి ప్రాతినిధ్యం


పాఠశాల విద్యా శాఖ అడిషనల్ డైరక్టర్ గారికి ప్రాతినిధ్యం


పాఠశాల విద్యా శాఖ అడిషనల్ డైరక్టర్ గారికి ప్రాతినిధ్యం


సమగ్రశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరక్టర్ గారికి ప్రాతినిధ్యం


రాష్ట్ర కార్యాలయంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం


యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం


శ్రీసత్యసాయి జిల్లా స్వర్ణోత్సవ క్రీడా పోటీల విజేతలకు
బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ గారిచే ట్రోఫీల బహుకరణ


కర్నూలు జిల్లా క్రికెట్, షటిల్ బాడ్మింటన్ పోటీల విజేతలకు
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ గారిచే ట్రోఫీలు అందజేసారు


శ్రీకాకుళం జిల్లా స్వర్ణోత్సవ క్రీడా పోటీలను రాజాంలో ప్రారంభిస్తున్న
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు


రాష్ట్ర కుటుంబ సంక్షేమ పథకం ఆవిష్కరణ

# ఐక్యఉపాధ్యాయ

## విద్యా విషయక మాసపత్రిక



**సంపాదక వర్గం**

**ఎన్.కుమార్ రాజా**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
ఐ.ప్రసాదరావు
ఎం.జోగిరాజు
ఎం.లలితశ్రీ


**ఈ సంచికలో...**


| | |
|---|---|
| పదవికాసం | - 04 |
| గురుతేజం! జ్ఞాన ప్రబోధం! | - 05 |
| రాష్ట్ర సీనియర్ నాయకులు | - 07 |
| ఎస్‌టిఎఫ్ఐ నూతన భవన ప్రారంభోత్సవం | - 08 |
| పశ్చిమగోదావరి జిల్లా నిర్మాత | - 09 |
| కేంద్ర బడ్జె విశ్లేషణ | - 11 |
| ఏమైతే నాకెందుకు | - 13 |
| యుటియఫ్ కుటుంబ సంక్షేమ పథకం | - 14 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 15 |
| ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు.... | - 17 |
| ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి | - 18 |
| సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడాలి | - 18 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| ఉద్యమ వార్తలు | - 20 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 29 |



5 సం॥ చందా : ` 850-00
2 సం॥ చందా : ` 375-00
సం॥ చందా : ` 200-00

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఉపాధ్యాయ వృత్తి గౌరవం కాపాడాలి

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం. ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణంలో అత్యంత ప్రాముఖ్యత కలిగినది. ఉపాధ్యాయులు, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో, వారి భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారు. కాని ఉపాధ్యాయుల, ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని తగ్గించేలా గత పాలకుల విధానాలు, అధికారుల పోకడలు ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని క్రమంగా బలహీన పరిచాయి.

ఉపాధ్యాయ వృత్తి ఒత్తిడితో, అలసటతో కూడుకున్నది. పిల్లల్లో నైపుణ్యం, మేదస్సు పెరగాలని నిరంతరం తపన పడుతుంటారు. కాని నేడు పాఠశాలల్లో స్వేచ్ఛగా చదువు చెప్పుకునే పరిస్థితులు పోయి ఆన్‌లైన్‌లో గణాంకాలు అప్‌డేట్ చేసే పనులు, యాప్‌లలో ప్రతిదీ నిక్షిప్తం చేసే పనులు అధికమయ్యాయి. బోధనా సమయానికి ఆటంకం కలిగేలా, బోధనేతర పనులకు, డేటా కలెక్షన్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా విధానాలు మారాయి. సాంకేతికత పేరుతో ఉపాధ్యాయుని పాత్ర క్రమంగా మారుతున్నది.

విద్యారంగ సంస్కరణల పేరుతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో కలపడంతో వందలాది ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. మరికొన్ని మూతపడ్డాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దుతో విద్యార్థుల చేరిక క్రమేపి తగ్గుముఖం పట్టింది. డ్రాపవుట్ల సంఖ్య పెరిగింది. ఆ నెపాన్ని ఉపాధ్యాయులపై నెట్టడం, ఉపాధ్యాయులను చదువు చెప్పనివారీగా, జవాబు దారితనం లేని వారీగా చిత్రీకరించ బడింది.

విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి మేరకు రాష్ట్రంలో వేలాది ఉపాధ్యాయుల అవసరం ఉన్నది. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడంతో సబ్జెక్టు టీచర్ల కొరతతో ప్రభుత్వ పాఠశాలలు క్రమేణ బలహీనపడ్డాయి.

వృత్తి సమస్యలు లేని ఉపాధ్యాయులు, తమ వృత్తిపట్ల అంకితభావంతో, నిరంతర అధ్యయనంతో విద్యార్థుల బోధనలో నిమగ్నమై వారిని క్రమ శిక్షణగల పౌరులుగా తీర్చగలరు. అటువంటి పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. కాని నేడు ఉపాధ్యాయులు పలు వృత్తి సంబంధిత, ఆర్థిక బకాయిల సంబంధిత సమస్యలతో సతమతమవుతున్నారు. దీర్ఘకాలంగా ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్‌సి, డిఎ, పిఎఫ్, ఏపిజిఎల్ఐ వంటి ఆర్థిక బకాయిలు నేటికి చెల్లించబడలేదు. సుదీర్ఘ కాలంగా ఉపాధ్యాయులు కోరుకుంటున్న పాత పెన్షన్ విధానం అమలు, ఉమ్మడి సర్వీస్ రూల్సు అమలు, ఎయిడెడ్, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు నిరంతరం వారిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాటి పరిష్కారం కొరకు ఎదురు చూస్తున్నారు. ఈ సమస్యలు ఈ నూతన ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చేయాలి.

ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేలా ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి. బోధనేతర పనులు లేకుండా చూడాలి. ఉపాధ్యాయ వృత్తి గౌరవం కాపాడే చర్యలు చేపట్టాలి. ఉపాధ్యాయుల కొరత తీర్చాలి. ఉపాధ్యాయులకు విలువ ఇవ్వాలి. అధికారులు పాఠశాలల సందర్శన వారిని మార్గదర్శనం చేసేలా ఉండాలి. కించపరిచేలా ఉండకూడదు. ప్రభుత్వ విద్యారంగం పట్ల, ఉపాధ్యాయ వృత్తిపట్ల సమాజంలో గౌరవం పెంచాలి.

ఉపాధ్యాయుల సైతం తమ వృత్తి పట్ల మరింత నిబద్ధతను అంకితభావాన్ని పెంపొందించుకోవాలి. తమ పని విధానాన్ని స్వీయ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు పునరంకితం కావాలి. అధ్యయనం, అధ్యాపనం లక్ష్యంగా పనిచేయాలి. ఆదర్శంగా నిలవాలి.

ఉపాధ్యాయ వృత్తి ఒక సేవా వృత్తి. ఈ ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని ప్రాధాన్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం, సమాజం కలసికట్టుగా పనిచేయాలి. ఉపాధ్యాయుల కృషిని గౌరవించడంలోనే విద్యా వ్యవస్థ అభివృద్ధి ఉంటుంది. ఈ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాలకులు ఉపాధ్యాయ వృత్తి గౌరవం కాపాడకలిగే చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం....

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. KUMAR RAJA

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ■ | 3 | 4 | | 5 |
| | ■ | | ■ | 6 | ■ | | ■ | |
| 7 | | ■ | 8 | | | ■ | 9 | |
| | ■ | 10 | ■ | | ■ | 11 | ■ | |
| ■ | 12 | | | ■ | 13 | | | ■ |
| 14 | ■ | | ■ | 15 | ■ | | ■ | 16 |
| 17 | | ■ | 18 | | | ■ | 19 | |
| | ■ | 20 | ■ | | ■ | 21 | ■ | |
| 22 | | | | ■ | 23 | | | |

## అధారాలు

– చక్రి

**అడ్డం**

1) సువాసనలు వెదజల్లె - తెల్లమొగ్గ
3) ఉగాది పచ్చడిలోకి పూత
7) తాంబూలంలో మూడింటిలో వక్కటి
8) 'మారాజు' - పేరు గల చెట్టు
9) జిలలాంటి ఇష్టం
12) చివర నగ తగిలించుకొన్న కూరగాయ
13) కేరళ అనగానే గుర్తుకువచ్చే చెట్టు
17) "నువ్వు" అంటే నువ్వుగాదు ఒక గింజ
18) ఈ చెట్టు పాలు కళ్లల్లో పడితే ప్రమాదం
19) షుగర్ జబ్బుకు కారణం ఈ పంటేనంట
22) తిరగబడిన ఆకు కూర
23) గడ్డి పుల్లలతో అల్లే చాప

**నిలువు**

1) మరువలేని - సువాసనలనిచ్చే ఒక మొక్క
2) పెద్దదైతే చెట్టు - చిన్నప్పుడు
4) పంట మోపు
5) తమలపాకు - చిట్ట చివర తునిగి పోయింది
6) ద్రాక్షలాంటి ఆకారం ఉన్న పండు షుగర్ వ్యాధికి మంచిదంటారు
10) 'నలగశ' - ఇందులో ఉన్న మూడక్షరాలు కలిపితే ఒక పప్పుల పంట
14) మెంతుల మొలకలతో కూర
15) ముళ్లలా కాళ్లకు గుచ్చుకొనే కాయలు
16) ఈ వేపాకు వంటల్లో వాడతారు
20) పచ్చగా ఉంటే పైరు. పండితే?
21) ఎక్కడైనా బావా అను గాని ఈ తోట దగ్గర కాదంటారు

(సమాధానాలు వచ్చే సంచికలో..)

## గత ఆగష్టు నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 సి | 2 ఐ | ఎ | ■ | 3 అ | 4 లెం | డి | ■ |
| 5 మె | ■ | క్యం | ■ | 6 బ | ■ | డి | ■ | 7 బా |
| 8 ర | ష్యా | ■ | 9 హి | ట్ల | ర్ | ■ | 10 క్యూ | బా |
| క | ■ | 11 పే | ■ | ర్ | ■ | 12 చ | ■ | యి |
| ■ | 13 స్టా | లి | న్ | ■ | 14 జ | ర్మ | నీ | ■ |
| 15 లే | ■ | క | ■ | 16 వి | ■ | ము | ■ | 17 డ |
| 18 ప్రా | న్స్ | ■ | 19 ని | య | మం | ■ | 20 జ | బ్బ |
| యం | ■ | 21 చై | ■ | త్నాం | ■ | 22 చి | ■ | కు |
| ■ | 23 గె | నా | లు | ■ | 24 పో | లీ | సు | ■ |

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2024 సెప్టెంబర్ 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం జూలై నెల విజేతలు

1. **జె. శివలీల,** ఇబ్రహీంపట్నం, ఎన్.టి.ఆర్. జిల్లా
2. **పి.సాయిరాజు,** పమిడిముక్కల (మం), కృష్ణా జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయబడుతుంది.

**కవిత**

# స్వర్ణోత్సవ అరుణ పతాకం

– ఈడే వెంకట భరతకుమారి, తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా

ఎగురుతోంది అరుణ పతాకం
ఉద్యమాల చిహ్నంగా
ఐక్యతతో హక్కుల సాధనగా
అప్పారి చెన్నుపాటి ఆశయాల సాక్షిగా
దాచూరి మైనేని త్యాగాల ప్రతీకగా
ఎగురుతోంది అరుణ పతాకం
రేపటి తరాల తయారీకి
హక్కులు సాధిస్తూ బాధ్యతలు నిర్వహిస్తూ
సామాజిక అంశాలతో మమేకమవుతూ
అవినీతి రహిత సమాజం కోసం
సేవా దృక్పథంతో సాగాలంటూ
ఉవ్వెత్తున ఆశయాలతో
ఎగురుతోంది అరుణ పతాకం
స్వర్ణోత్సవ అరుణ పతాకానికి
సెల్యూట్ చేస్తూ స్వగతంలో స్మరిద్దాం
మీ ఆశయం మరువం మీ త్యాగం అమరం
మీ బాటనే అనుసరిస్తాం
మీ మాటనే స్మరిస్తాం
కలిసి మెలిసి శ్రమిస్తాం
ఎగురుతోంది అరుణ పతాకం
స్వర్ణోత్సవ అరుణ పతాకం ఎగురుతోంది



# గురుతేజం! జ్ఞాన ప్రబోధం!



సిహెచ్.శ్రీనివాసరావు
తూర్పుగోదావరి

విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ అయిదో తేదీన మనం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం. దేశంలో కేజీ నుండి పీజీ వరకు 15 లక్షల విద్యాలయాల్లో 32 కోట్ల విద్యార్థులకు జ్ఞాన ధార ప్రబోధిస్తున్న 95 లక్షల గురువుల పండుగ ఇది. నాలుగు గోడల మధ్య పౌర సమాజాన్ని తీర్చిదిద్దే శిల్పి గురువు. ఎన్ని రకాల విద్యా విధానాలున్నా ఉపాధ్యాయుడే విద్యార్థికి విలువైన విద్యా గ్రంథం. సమాజానికి అవసరమయ్యే శాస్త్రవేత్త, వైద్యుడు, అధికారి, సిపాయి, ఇంజనీర్, న్యాయవాది, రైతులకు వ్యవసాయ సూచనలు అందించే శాస్త్ర పరిశోధకులు తదితర నిపుణులు, సేవకులు తయారయ్యేది గురువుల చేతుల్లోనే. ఉపాధ్యాయ కొలువు ఉపాధి కోసం చేసుకునే సాధారణ ఉద్యోగం కాదు. అది విలువలతో కూడిన, సామాజిక బాధ్యత కలిగిన, గౌరవప్రదమైన వృత్తి. పూర్వం విద్య గురు కేంద్రంగా ఉండేది. ఆ తర్వాత విషయ కేంద్రంగా మారింది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా శిశు కేంద్ర విద్యా విధానమే నడుస్తోంది. అంటే విద్యార్థి దేనిపై మక్కువ చూపిస్తాడో గురువులు అది గ్రహించి తదనుగుణంగా బోధన సాగించాలి. నేర్పు, ఓర్పు, నైపుణ్యం అంతకుమించి అభిలాష ఉన్నవాళ్లే ఈ వృత్తిలో రాణిస్తారు. సాధారణ టీచర్ పిల్లలకు బోధిస్తారు, మంచి టీచర్ విద్యార్థులకు వివరిస్తారు, కానీ ఉత్తమ ఉపాధ్యాయులు పిల్లల్ని ప్రభావితం చేస్తారు. ఇది ఉపాధ్యాయ విద్యలో తొలి సూత్రం.

ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే బోధనా ప్రక్రియ విజయవంతం అవుతుంది. ప్రతి వ్యక్తి జీవిత ఉన్నతిలో ఎవరో ఒక గురువు ముద్ర ఉండి తీరుతుంది. ఉపాధ్యాయ వృత్తి అత్యంత ఉదాత్తమైనదని అరిస్టాటిల్, ఐనస్టీన్, గాంధీ, అంబేద్కర్, రవీంద్రనాథ్ ఠాగూర్ తదితర మహోన్నతులు ఎన్నో సందర్భాలలో పేర్కొన్నారు. 'ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా నిలిస్తే... సమాజం సుసంపన్నమవుతుంది. గురుశిష్యుల మధ్య జ్ఞాన ప్రసార సంబంధం ఉన్నతంగా ఉన్నప్పుడే దేశం విలువలతో విలసిల్లుతుంది అనేవారు సర్వేపల్లి. భారతదేశంలో గురువుకున్న ఔన్నత్యం ఎనలేనిది. డాక్టర్ సర్వేపల్లి గురువు నుంచి రాష్ట్రపతి వరకూ తన ప్రస్థానం సాగిస్తే!?. అబ్దుల్ కలాం రాష్ట్రపతి పదవి అనంతరం తనకి అత్యంత ఇష్టమైన బోధనావృత్తినే ఎంచుకున్నారు. బోధిస్తూనే తన చివరి శ్వాసను విడిచిపెట్టారు. మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ కూడా బోధనవృత్తి నేపథ్యమే! మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉండగా క్రేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లి ఆర్థిక పాఠాలు చెప్పి వచ్చేవారు. ఎన్నో సామాజిక పరిస్థితులను ఎదుర్కొని, ఎన్నో దాడులను, ప్రతికూల పరిస్థితులను భరించి దేశంలో బాలికా విద్యకు అంకురార్పణ చేసిన సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే. తొలి మహిళా గురువుగా గుర్తించి ఆవిడ జయంతిని మనం ప్రతీ ఏటా జనవరి మూడున జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాము.

### ఎన్నో సవాళ్లు:

మానవ వనరుల సృష్టికర్తలు, సమాజ చోదకులుగా ఉండే గురువులకు గౌరవం మాట అలా ఉంచితే... వృత్తి గడపటం ఇవాళ కత్తి మీద సాములా తయారయింది. విద్య కార్పొరేటీకరణ, ప్రభుత్వాల ఉదాసీన వైఖరి, విద్యలో శరవేగంగా వస్తున్న సాంకేతీకరణ ఉపాధ్యాయ వృత్తికి పెనుసవాళ్ళుగా మారుతున్నాయి. విద్య రాజకీయరంగు పులుము కోవడం, కేజీ నుండి పీజీ వరకు ఉపాధ్యాయుల కొరత మన దేశంలో విద్యా వ్యవస్థను తీవ్రంగా వేధిస్తోంది. చైనా ప్రగతి కారణం ఆ దేశంలో ఉపాధ్యాయ వనరులు మెండుగా ఉండటం ఒకటి. 145 కోట్లు జనాభా ఉన్న చైనాలో కోటి 57 లక్షల మంది ఉపాధ్యాయులుంటే 150 కోట్ల జనాభా ఉన్న మనదేశంలో 95 లక్షల మంది మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యాలయాల్లో మౌలిక వసతులు లేకపోవడం, ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా విధానాలు మార్చేయడం, విద్యాశాఖకి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం, పథకాల పేరిట విద్యను ప్రభుత్వం ప్రచారానికి వాడుకోవటం, ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం అక్కరకు రాని ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ విద్యాసంస్థల్ని ఉపాధ్యాయ వృత్తిని నిర్వీర్యం చేస్తున్నాయి. దీంతో ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించుకోవడం కోసం, తమ హక్కులను కాపాడుకోవడం కోసం నిత్యం రోడ్డెక్కి

ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. "ఉపాధ్యాయుడు ఎంత నిర్మలంగా ఉండగలిగితే... తరగతి గదిలో బోధన అంత సమర్థవంతంగా జరుగుతుంది, అదే భావితరాల ప్రగతికి చిహ్నం" అన్నాడు ప్రముఖ విద్యావేత్త కొఠారి. 1990 తర్వాత గ్లోబలైజేషన్తో శరవేగంతో విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ జరుగుతోంది. సేవారంగంలో ఉండాల్సిన విద్య ఇప్పుడు ఖరీదైన వ్యాపారంగా మారింది. చదువు మార్కులు, ర్యాంకుల పరుగుల పందెంలా తయారయింది. విద్యార్థుల చేత అక్షరాలు బుక్కించడం, పరీక్షల్లో కక్కించటమే కార్పొరేట్ గురువుల తంతైపోయింది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు పరిపూర్ణ మూర్తిమత్వాన్ని ఒసగాల్సిన గురువు పాత్ర నానాటికి బలహీన మవుతోంది. మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబో టీచర్లు, ప్రోగ్రామింగ్ స్క్రీన్ టీచింగ్లు, ఆన్లైన్ పాఠాలు అంటూ విద్యను యాంత్రికరణ చేసేస్తున్నారు. గూగుల్ విద్య ఎన్నటికీ గురుముఖ విద్యకు సాటిరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఎప్పుడో చెప్పారు.

విద్యలో విపరీతమైన సాంకేతిక విధానాలతో గురుతవ్యం బోధన నుంచి సహకారిగా మారిపోయింది. ఎప్పటికప్పుడు వస్తున్న అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యా విధానం ఉండటం సమంజసమే! కానీ పూర్తి సాంకేతికతను బోధనకి ఉపయోగించటం మన మూలాలను మనమే చెరిపేసుకోవడం అవుతుందని విద్యావేత్తల అభిప్రాయం.

**గురు గౌరవంతోనే ప్రగతి సమాజం:**

ఇవాళ సమాజంలో అనేక రుగ్మతలు, నేరాలు, అశాంతులు, పర్యావరణ సమస్యలు ప్రబలుతున్నాయి. వీటన్నిటికీ కారణం సమాజంలో సరైన పౌరస్మృతి లేకపోవడం. ఒక వ్యక్తికి పౌర స్మృతి అనేక విధాలుగా ఏర్పడినా?! ముఖ్యంగా చదువుకునే సమయంలో సరైన విజ్ఞానం ద్వారా ఏర్పడుతుందని మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు అంటున్నారు. విద్యాలయాల్లో గురువులు సాంకేతిక చదువులతో పాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, పెద్దల పట్ల గౌరవం, సహనం సృజనాత్మకత, సమయపాలన, నైపుణ్య కౌశలాలు, మనోనిర్బరత, లక్ష్యసాధన వంటి ఎన్నో లక్షణాలను రంగరించి అణువణువునా విద్యార్థులకు పొందుపరుస్తారు. ఉత్తమ పౌరులు విద్యాలయాల్లో గురువుల చేతుల్లో, చేతల్లో ఆవిష్కరించబడతారు. "గురువు, గోవిందుడు ఒకేసారి తారసపడితే నేను ముందుగా గురువుకి ప్రణమిల్లుతాను... ఎందుకంటే! నాకు గోవిందుడుని చూసే జ్ఞానాన్ని అందించిన వాడు గురువు" అంటాడు కబీర్ దాస్.చైనా ప్రగతికి, ఫిన్ల్యాండ్ సంతోషానికి ఒక కారణం అక్కడ గురువులకు దక్కే గౌరవమే!


**ఐక్యఉపాధ్యాయ**

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |


**కవిత**

# నాకు ఇష్టం

– సూర్య

శ్వాస అంటే నాకు ఇష్టం
సజీవంగా ఉంచుతుందని కాదు
ప్రతిఘటించే శక్తిని నిరంతరం రగిలిస్తున్నందుకు...
ఉద్యమం అంటే నాకు ఇష్టం
ఫలితం వస్తుందని కాదు
పోరాడే వ్యక్తులను తయారు చేస్తున్నందుకు
చదవటం అంటే నాకు ఇష్టం
సంపాదించడం కోసం కాదు
మానవత్వం కలిగిన మనిషిగా బ్రతికేందుకు
రాయటం అంటే నాకు ఇష్టం
మెప్పును పొందడానికి కాదు
ఎదుటివారిలో చైతన్యం కలిగిస్తున్నందుకు
నడకంటే నాకు ఇష్టం
ఆరోగ్యంగా ఉండాలని కాదు
క్రమశిక్షణతో జీవించమెలాగో నేర్పుతున్నందుకు
పిల్లలంటే నాకు మరీ మరీ ఇష్టం
చెప్పినట్లు వింటారని కాదు
చైతన్యం కలిగిస్తే రుగ్మతం సమాజాన్ని మారుస్తారని
మహిళను గౌరవించడం నాకు ఇష్టం
పనులు చేస్తారని కాదు
జన్మనిచ్చారని, ఉత్పత్తికి ఆధ్యులైనందుకు
భారత రాజ్యాంగం అంటే నాకు ఇష్టం
చట్టం పాలన ఉంటాయని కాదు
భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలబెడుతున్నందుకు
సోషలిజం అంటే నాకు ఇష్టం
సమాన అవకాశాలు ఇస్తుందని కాదు
శ్రమజీవికి విలువ ఇస్తున్నందుకు
ఎన్నికలు అంటే నాకు ఇష్టం
నేతలను మారుస్తున్నందుకు కాదు
పాలకుల వర్గ నైజం ప్రజలకు చెబుతున్నందుకు
యుటియఫ్ అంటే నాకు ఇష్టం
సమస్యలు పరిష్కరిస్తుందని కాదు
కులం, మతం, ప్రాంతీయ భేదాలు లేని సమాజం కోసం బాటలు
వేస్తున్నందుకు...

## రాష్ట్ర సీనియర్ నాయకులు

# పి.వి.సుబ్బరాజు



### మన ఉద్యమ నాయకులు

సుబ్బరాజుగారు 1917 మార్చి 19న పశ్చిమగోదావరి జిల్లా జిన్నూరు గ్రామంలో జన్మించారు. జిన్నూరు, పాలకొల్లులలో విద్యాభ్యాసం చేసారు. జిన్నూరు గ్రామం స్వాతంత్ర్యోద్యమ కాలంలో రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన గ్రామం. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. ఈయన, మాజీమంత్రి అల్లూరి సత్యనారాయణ రాజు మొదట్లో మంచి స్నేహితులు. ఇద్దరు కలిసి సైకిల్‌పై వెళ్ళి స్వాతంత్ర్యం కోసం జిల్లాలో ఎక్కడ బహిరంగసభ జరిగినా హాజరయ్యేవారు.

సుబ్బరాజుగారు నర్సాపురం తాలూకా కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ పాత్ర వహించారు. కాంగ్రెస్‌లో ఉండగానే అప్పుడే దేశంలో ప్రవేశిస్తున్న సోషలిస్టు భావాల పట్ల ఆకర్షితులయ్యారు. తర్వాత కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. కాళీపట్నం రైతు పోరాటంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడుగా ఉంటే తన ఆదర్శ భావాలు మరింత వ్యాప్తి చేయవచ్చుననే భావనతో ఆ వృత్తిని చేపట్టారు. పాలకొల్లులో విద్యార్థిగా ఉన్నప్పుడే అప్పటి ప్రముఖ కాంగ్రెస్‌వాది ఉద్దరాజు రామంగారితో పరిచయం అయింది. ఉపాధ్యాయునిగా జిన్నూరు, వీలమ్రు, రామకుదురు, గణపవరం, వెంప, సిద్ధాంతం, వీరవాసరం, యలమంచిలి ఇంకా అనేక ఇతర గ్రామాల్లో కూడా పనిచేసారు. వీలమ్రు ఉద్దరాజు రామంగారి స్వగ్రామం. సుబ్బరాజు గారు వీలమ్రులో కూడా పనిచేయడం వలన వీరి పరిచయం స్నేహంగా మారింది. ఆశయాలు, భావాలు ఒకటే కావడంతో వారిద్దరూ మంచి స్నేహితులు అయ్యారు. సుబ్బరాజుగారు రామంగార్ని ఒక గురువు గాను, స్నేహితుడుగాను పరిగణించేవారు. ఆ స్నేహం చివరి వరకు అర్ధ శతాబ్దం పాటు కొనసాగింది. వీరు తమ స్నేహాన్ని సోషలిస్టు భావాల వ్యాప్తికి వినియోగించుకున్నారు.

సుబ్బరాజు గారికి 1930 ప్రాంతంలోనే భీమవరంలో పుచ్చలపల్లి సుందరయ్య గారితో పరిచయం అయింది. తర్వాత సుందరయ్యగారు జాతీయ నాయకుడైనా అప్పుడప్పుడు కలుసుకుని అనేక విషయాలు చర్చింకునేవారు.

1942లో తణుకులో సుబ్బరాజుగారు, ఉద్దరాజు రామం, భూపతిరాజు లక్ష్మీ నరసరాజు, పరకాల పట్టాభిరామారావు గార్లతో కలిసి అరెస్టు అయి తాడేపల్లి గూడెం సబ్‌జైలులో నిర్బంధించబడ్డారు. 'ఎంతో కాలంగా తప్పించుకు తిరుగుతున్న ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు అరెస్టు' అని ప్రభుత్వం ఆంధ్రపత్రిక దినపత్రికలో స్టేట్‌మెంట్ ఇచ్చింది. చివరి ఊపిరి వరకు నమ్మిన ఆశయాల కోసం పనిచేసారు. మృత్యుంజ యుడు, నెక్కలపూడి రామారావు, పడాల సుబ్బారావు, ఎస్ఆర్ దాట్ల, పూర్ణచంద్ర రావు మొదలైన అనేకమంది కమ్యూనిస్టులు సుబ్బరాజు గారికి మంచి మిత్రులు. సుబ్బరాజు గారు ఉపాధ్యాయుడుగా వెంప, రాయకుదురు, జిన్నూరు గ్రామాల్లో పనిచేసినప్పుడు సుందరయ్యగారు, రామంగారుపై నాయకులు సుబ్బరాజు గారి ఇంటికి తరచూ వస్తుండేవారు.

అంతేకాదు సుబ్బరాజు గారు ఉపాధ్యాయునిగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాజకీయ విభేదాల వలన కాంగ్రెస్ వారు ఆయన్ని అనేక దూర ప్రాంతాలకు బదిలీ చేసేవారు. వెళ్ళిన ప్రతిచోట ఒకవైపు ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకోవడం మరొకవైపు అభ్యుదయ భావాల బీజాలు నాటడం. రెండో విషయాన్ని సహించలేక గ్రామ పెద్దలు ఆయన్ని బదిలీ చేయించడం, విద్యార్థులు దాన్ని వ్యతిరేకించ డం ప్రతి సందర్భంలోనూ జరిగేది. ఏ పదవిని చేపట్టినా ఆ పదవికే వన్నె తెచ్చేవారు.

సుబ్బరాజు పశ్చిమగోదావరి జిల్లా సెకండరీ టీచర్స్ గిల్డు ప్రధానకార్యదర్శిగా వుంటూ తాడేపల్లిగూడెంలో ఏపిటియు రాష్ట్ర మహాసభలు జయప్రదంగా నిర్వహించారు. ఆయన పశ్చిమగోదావరి జిల్లా గిల్డు కార్యదర్శిగా అనేక సంవత్సరములు పనిచేసారు. ఏపిటియు రాష్ట్ర కార్యదర్శిగాను, ఉపాధ్యక్షునిగా కూడా చేసారు. యూనిట్‌లకు సర్క్యులర్స్, జిఓలు పంపడం ఆలస్యం కాకుండా ఉండటానికి ఆయన ఇంట్లోనే టైపింగ్ మిషన్, స్టెన్సిల్, పరికరాలు పెట్టుకుని స్వయంగా తయారు చేసుకునేవారు.

లక్ష్మయ్య గారి నాయకత్వమున 1961లో ఏలూరులో జరిగిన మహాసభలు ఆయన నేతృత్వంలోనే జరిగాయి. రెండుసార్లు శాసనమండలికి జరిగిన ఎన్నికలలో ఉభయగోదావరి జిల్లాల నియోజకవర్గం నుండి పోటీ చేసారు.

యుటియఫ్ సంస్థాపక నాయకులలో ఆయనొకరు. 1974 అక్టోబరు 20,21 తేదీలలో రాజమండ్రిలో ప్రథమ మహాసభలు జరిగినప్పుడు వారు ఉపాధ్యక్షులుగా ఎన్నికయి బాధ్యతలు నిర్వర్తించారు. కుటుంబంతో విజయవాడ వచ్చినప్పుడు యుటియఫ్ ఆఫీసు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు.

హైదరాబాద్ మకాము మార్చవలసి వచ్చినప్పుడు హైదరాబాద్ యుటియఫ్ ఆఫీసు బాధ్యతలు చూస్తూ వుండేవారు. ఎక్కడ పనిచేసినా నిజాయితీతో కార్యక్రమాలు నిర్వహించేవారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పార్టీ రాష్ట్ర మహాసభలు జరిగేటప్పుడు ఆఫీసు బాధ్యతలు ఆయనకి అప్పగించేవారు. చెన్నుపాటి సహచరుడుగా ఆయన జిల్లా వచ్చినప్పుడు పర్యటనలో పాలుపంచుకునేవారు. ఆయన అప్పగించిన బాధ్యతలు చూసేవారు. యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా బాధ్యతలు ఆయనకి అప్పగించినప్పుడు దాని ఇన్‌చార్జిగా ఆ జిల్లా ఉద్యమాన్ని పొలిశెట్టిగారితో కలిసి పనిచేసేవారు.

ఆయన హైదరాబాద్‌లో 15.12.1983న గుండెపోటుతో మరణించారు. ఆయన భౌతిక కాయాన్ని విజయవాడ రాష్ట్ర కార్యాలయానికి తీసుకువచ్చి, అక్కడ శ్రద్ధాంజలి ఘటించి, అక్కడ నుండి ఊరేగింపుగా కృష్ణ ఒడ్డున అంత్యక్రియలు నిర్వర్తించడం జరిగింది. సంతాప సభలో ఉద్దరాజు రామం తదితర ఆలిండియా నాయకులు పాల్గొన్నారు.

ఆయన భార్య సుభద్ర, కుమారులు లచ్చిరాజు, విష్ణు, ముగ్గురు కుమార్తెలు ఇప్పటికి అభ్యదయ ఉద్యమాలకు అండదండలు అందిస్తూ ఉన్నారు.

ఆయన పేరు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు "పి.వి.సుబ్బరాజు టీచర్స్ హోం" రెండు అంతస్థుల భవనం నిర్మించి ఆయన సేవలకు శాశ్వత రూపాన్నిచ్చారు.




# ఎస్‌టిఎఫ్‌ఐ నూతన భవన ప్రారంభోత్సవం

ఉద్యోగ విరమణ తర్వాత ఉపాధ్యాయులకు, ప్రభుత్వ సిబ్బందికి భరోసాగా నిలిచిన పాత పింఛను స్థానంలో తీసుకొచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు కోసం దేశవ్యాప్తంగా ఉధృత ఉద్యమాలను చేపట్టాలని రైతాంగ ఉద్యమ నాయకులు, ఎంపి అమ్రారామ్ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక 'స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) కేంద్ర కార్యాలయం 'టీచర్స్ భవన్' ప్రారంభోత్సవ కార్యక్రమం ఆగష్టు 4న ఘనంగా నిర్వహించారు. ఢిల్లీ శివారు ఫరీదాబాద్ లో నెలకొల్పిన నూతన భవనాన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి అమ్రారామ్ ప్రారంభించారు. అనంతరం ఎస్‌టిఎఫ్‌ఐ అధ్యక్షులు హరిక్రిష్ణన్ అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సులో అమ్రారామ్ మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్‌ఐ వ్యవస్థాపక రజతోత్సవ వేళ (25 ఏళ్లు) నూతన భవనం ప్రారంభించడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే పోరాటాలకు ఇది కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల సేవలో తరిస్తోందని, రైతులు, కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు తదితరుల సమస్యల పరిష్కారం కోసం ఏమాత్రమూ కృషి చేయడం లేదని విమర్శించారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు తీసుకొచ్చిన వినాశకర ఎన్ఇపిని ప్రతిఘటించడానికి బలోపేత ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. పలు రాష్ట్రాల్లో వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయని, రెగ్యులర్ నియామకాలు తగ్గించి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమిస్తున్నారని, వారికి కనీస వేతనాలు ఇవ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం నిర్దేశించిన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు, సామాజిక న్యాయం గురించి విద్యార్థులకు బోధించాలన్నారు. ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, వ్యవసాయ కార్మికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

ప్రముఖ విద్యా వేత్త, జాయింట్ ఫోరం ఫర్ మూవ్‌మెంట్ ఆన్ ఎడ్యుకేషన్ (జెఎఫ్ఎంఇ) సమన్వయకర్త డిఎస్ లోబియాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడికి దూరంగా ఉన్న 6.2 కోట్ల మంది బడిఈడు పిల్లలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

జెఎఫ్ఎంఇ చైర్ పర్సన్ నందిత నారాయణన్ మాట్లాడుతూ విద్య అనేది ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్నారు. విద్యారంగం మొత్తాన్ని డిజిటలీకరణ చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకునే ప్రయత్నం సరైనది కాదని, దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆన్‌లైన్ పద్ధతిలో విద్యాబోధన అనేది కార్పొరేట్ పాఠశాలలకు ఉపయోగం తప్ప గ్రామీణ ప్రాంతాలలో బడుగు బలహీన తరగతులకు అందని ద్రాక్షగా మారుతుందన్నారు. ప్రత్యక్ష విద్యాబోధన విద్యార్థి, ఉపాధ్యాయ, అధ్యాపకుల మధ్య ఉండే అవినాభావ సంబంధం బలోపేతం కావడానికి ఉపయోగపడు తుందన్నారు.

ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయాంక్ బిశ్వాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 34 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని, 44 శాతం పాఠశాలల్లో విద్యుదీకరణ జరగలేదని పేర్కొన్నారు. విద్యకు జిడిపిలో ఆరు శాతం నిధులను కేటాయిం చడానికి ఉద్యమించాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ ప్రొఫెసర్ మౌషుమి బసు, ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి, కార్యదర్శి ప్రొఫెసర్ అర్చనా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యా రంగంలో మహిళల ప్రోత్సాహం కీలకమన్నారు. లింగ సమానత్వం సాధించే పోరాటంలో, మహిళలు ముందుండాలన్నారు. ఈ కార్యాక్రమంలో ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సిఎన్ భారతి, ఎస్‌టిఎఫ్‌ఐ ఉపాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ఎన్.అరుణకుమారి, కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె సురేష్ కుమార్, ఎ.ఎన్.కుసుమ కుమారి, బి.లక్ష్మీరాజా, బి.గోపీమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా నిర్మాత

# ఎస్.ఆర్.పోలిశెట్టి



మన ఉద్యమ నాయకులు

ఎస్.ఆర్.పోలిశెట్టిగా పిలువబడే పోలిశెట్టి సీతారామయ్య గారు ప్రసిద్ధికెక్కిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు. పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో అత్యంత కీలకపాత్ర వహించారు. యుటియఫ్ స్థాపించిన తొలి నాటినుండి జిల్లా ప్రధానకార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా సంఘ అభివృద్ధికి కృషి చేసారు.

వీరు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం తాలూకా కొప్పర్రులో 1941 జూన్ 1వ తేదీన ఒక అభ్యుదయ కుటుంబంలో జన్మించారు. వామపక్ష నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో విద్యార్థి దశనుండి ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో చురుకైన పాత్ర వహిస్తూ వచ్చారు. ఎస్ఎస్ఎల్సి తర్వాత సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్ అడవిపాలెం ప్రభుత్వ శిక్షణా సంస్థలో పూర్తి చేసారు.

స్వాతంత్ర సమరయోధుల కుటుంబంలో పుట్టడం, అందులోనూ కమ్యూనిస్టు కుటుంబం కావడం చేత మొదటి నుండి అనేక ఉద్యమాలతో వీరి జీవితం పెనవేసు కున్నది. ఉపాధ్యాయ ట్రైనింగ్ పొందే సమయంలో విద్యార్థులకు అతి తక్కువగా నెలకు రూ.18ల స్టైఫండ్ ఇచ్చేవారు. దానిని పెంచాలని, చెన్నుపాటి లక్ష్మయ్యగారి సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీచర్ ట్రైనీలందరినీ సమీకరించి సమ్మె నడిపి స్టైఫండ్‌ను రూ. 18 నుండి రూ.35లకు పెంచుకోవడంలో క్రియాశీలక పాత్ర పోషించారు.

ఉపాధ్యాయ శిక్షణ పూర్తి అయిన తర్వాత ఆనాటి మొగల్తూరు సమితిలో ఉపాధ్యాయునిగా ప్రవేశించి లక్ష్మయ్యగారి అడుగుజాడలలో నడుస్తూ ఉమ్మడి ఫెడరేషన్ మొగల్తూరు సమితి ప్రధానకార్యదర్శిగా పనిచేసారు. ఆనాటి ముఖ్య నాయకులు వలవల శ్రీరామూర్తి, పొదిల కృష్ణమూర్తి, అడపా నాగేశ్వరరావు గార్ల సహచర్యంలో అనేక పోరాటాలు నడిపి ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలోపేతం చేసారు. పోరాటాల పురిటిగడ్డగా మొగల్తూరు సమితిని తీర్చిదిద్దారు. అనేకమంది కార్యకర్తలు ఆయన సహచర్యంలో తయారు అయ్యారు.

ఎస్.ఆర్.పోలిశెట్టి నాయకుడుగా ఉన్నంత కాలం మొగల్తూరు సమితికి బి.డి.ఓ.గా, ఈ.ఓ. (ఎడ్యుకేషన్)గా రావాలంటే అధికారులు భయపడేవారని ప్రతీతి. అదీగాక కమ్యూనిస్టు కుటుంబం నుండి రావడం, పోరాటాలకు నాయకత్వం వహించడం సహించలేని ఆనాటి అధికారులు, అధికార పార్టీ నాయకులు పోలిశెట్టిపై కక్షకట్టి పోలీసులకు ఫిర్యాదుచేసి యాంటిసిడెంట్ రిపోర్టు రాకుండా తొక్కిపెట్టించడమే కాకుండా 14 సం॥ల పాటు ఆయన సర్వీస్‌ను రెగ్యులరైజ్ కాకుండా నిలుపుదల చేసారు. ఉద్యోగం నుండి తొలగించే ప్రయత్నం చేసినా వెనకడుగు వేయకుండా ఉద్యమానికి అంకితమై పనిచేసిన ధీశాలి పోలిశెట్టి. వీరి నిజాయితీని, పోరాటతత్వాన్ని గ్రహించి తర్వాత కాలంలో వచ్చిన ఒక మనసున్న పోలీస్ అధికారి విచారణ జరిపి సర్వీస్ రెగ్యులరైజే షన్‌కు మార్గం సుగమం చేసారు. ఉద్యమమా.. ఉద్యోగమా... తేల్చుకోమంటే ఉద్యమానికి కట్టుబడి ఉంటానని ప్రకటించిన ధైర్యశాలి.

యుటియఫ్ స్థాపనకు ముందు ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌లో చురుకుగా పనిచేసేవారు. 1972లో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోటీచేసి నాయకుల కుట్ర ఫలితంగా 4 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఆనాటి ఫెడరేషన్ నాయకత్వం అనుసరించిన విచ్ఛిన్న పోకడల ఫలితంగా ఆయనను, ఆయన నాయకత్వం వహిస్తున్న మొగల్తూరు సమితి శాఖను రద్దు చేసారు. అనంతరం అప్పారి వెంకటస్వామి గారితో కలసి అమరజీవి చెన్నుపాటి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు నిర్ణయించుకున్నారు.

1974లో యుటియఫ్ స్థాపించిన తర్వాత అప్పారి వెంకటస్వామి గారితో కలసి చెన్నుపాటి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. సంఘం స్థాపించిన తొలినాళ్లలో జిల్లా అంతటా పర్యటించి సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేసారు. పశ్చిమగోదావరి జిల్లా తొలి ప్రధానకార్యదర్శిగా ఎన్నికవ్వడమే కాకుండా 1974లో రాజమండ్రిలో జరిగిన ప్రథమ మహాసభలో సంఘ పాలసీ స్టేట్‌మెంట్‌ను ప్రవేశపెట్టిన నాయకుడు. ఆ మహాసభల్లోనే రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆనాటి నుండి 1996 వరకు 22 సం॥ల పాటు ఆ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు.

పోలిశెట్టి కృషి ఫలితంగానే పశ్చిమగోదావరి జిల్లా ఉద్యమం అనేక ఆటుపోట్లు తట్టుకుని జిల్లా వ్యాప్తంగా విస్తరించింది. కార్యకర్తలను గుర్తించడం, వారిని ప్రోత్సహించ డంలో, తీర్చిదిద్దడంలో అనితర సాధ్యమైన కృషి సల్పారు. కార్యకర్తలకు రూల్స్ వివరించడంతో బాటు ప్రాతినిధ్యాలు ఎలా వ్రాయాలో, ఎలా చేయాలో ఆ,యా సందర్భాలలో అనుసరించ వలసిన మెళుకువలు తెలియజెప్పడంలో ఆయనకు ఆయనే సాటి.

సమస్యల విషయంలో అధికారులను నిలదీయడం, సమస్యల పరిష్కారం మార్గం చెప్పి వారిని ఒప్పించడం ఆయన శైలికి నిదర్శనాలు. ప్రభుత్వ ఉత్తర్వులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి వాటికనుగుణమైన ప్రాతినిధ్యాలు, రాయబారాలు నడిపే వారు.

అనేక లంచగొండి, నిరంకుశ మనస్తత్వం కలిగిన అధికారులు ఆయన ముందు తలవంచక తప్పేదికాదు.

1979లో ఏలూరులో ఒక అద్దె భవనంలో యుటియఫ్ జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసారు. జిల్లా ఉద్యమ విస్తృతికి వీలుగా 1980 నుండి 1986 వరకు 6 సం॥ల పాటు జీతము నష్టపు సెలవు పెట్టి హోల్ టైమర్‌గా పనిచేస్తూ ఉద్యమ విస్తరణకు కృషి చేసారు. 1981లో భీమవరంలో జరిగిన యుటియఫ్ తృతీయ రాష్ట్ర మహాసభలు జయప్రదంగా నడిపి మిగిలిన కొద్దిపాటి సొమ్ముతో ఏలూరులో పి.వి.సుబ్బరాజుగారి స్మారక భవనం నిర్మాణానికి విశేష కృషి చేసారు.

1986లో ఏజెన్సీకి బదిలీ అయి ఏజెన్సీ ఉద్యమాన్ని పటిష్టం చేసారు. రిటైర్ అయిన తర్వాత తాను నమ్మిన సిపిఎం పార్టీలో పనిచేసారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూనే అలసిన గుండెతో ది.06.01.2001 సాయంత్రం 5 గంటలకు గుండె పోటుతో మరణించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, అందులో వుండే సాధక బాధకాలు చవిచూస్తూ కూడా తన ఇద్దరు కుమారులు, కోడలు, అల్లుడులను ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశ పెట్టి వారందరూ ఉద్యమంలో పనిచేసే విధంగా ప్రోత్సహించారు. చివరి శ్వాసవరకు ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ, నమ్మిన సిద్ధాంతానికి అంకితమై పనిచేస్తూ, పోరాడుతూ జీవించిన పోరాట యోధుడు పోలిశెట్టి. ఆయన జీవితం ఎందరో కార్యకర్తలకు ఆదర్శం. త్యాగశీలి, ఉద్యమ నిర్మాతగా ఎస్.ఆర్.పోలిశెట్టి యుటియఫ్ అగ్రశ్రేణి నాయకుల్లో ఒకరుగా నిలిచిపోతారు.

కవిత

## మీరు చేర్చుకోండి

– పి.వి.శైలజ విజయవాడ

1. అంధకారమణచి యందించి విద్యలు
   బ్రతుకుతెరువు కొరకు బాట వేసి
   మంచి బుద్ధి నేర్పి, మార్గదర్శినట్టి
   గురువు పూజ్యుడగును ధరణియందు.
2. సకల విద్యలొసగి సన్మార్గముల జూపి
   తెలివి బెంచి మరియు తెగువనేర్పు
   సాటిలేని మేటి సద్గురువు లెపుడు
   పూజనీయులౌను పుడమియందు.
3. గురుతర బాధ్యత తోడను
   గురువే జ్ఞానమునొసగును కూరిమితోడన్
   గురువే ఛాత్రుల దైవము
   గురుసేవనొనర్చు వారి కోర్కెలుదీరున్!
4. బాధ్యత తోడను భవితకు
   విద్యాగంధమునొసగుచు విజ్ఞులజేయన్
   విద్యాలయమనయున్న యు
   పాధ్యాయులకంజలించ భాగ్యము గాదే!
5. భేదము లెన్నడు జూడక
   బోధించుచు శిష్య తతికి బుద్ధిని నాటే
   ఆ దైవసముండగు గురు
   పూజను చేసిన ప్రజలకు బుణ్యము కలుగున్!

కవిత

## మన గురువులు

– చిలుకూరి శ్రీనివాసరావు తూర్పుగోదావరి జిల్లా

రాస్తున్నది...
నల్లబల్ల మీద
తెల్లక్షరాల్లాగే కనిపించొచ్చు!
కానవిజి
దేశ భవిష్యత్తుకి
ఉజ్వల బాటలు

బోధిస్తున్నది...
పుస్తకాల్లో
పాఠాలేనిపించొచ్చు!
కానవి
జాతిని నడిపించే
జ్ఞాన రహస్యాలు

నాలుగు గోడల మధ్య
అనంత విశ్వాన్ని
ఆవిష్కరించగలరు

నిరుపేదల్లో....
నిమ్నవర్గాల్లో...
చదువు కాంతులు పూయించే
విద్యావనాలు

మట్టి ముద్దను
ముద్దులొలికే
బొమ్మగా మలచినా?!
మొంద బుద్ధులను
సుద్దులు పంచే
బుద్ధునిగా ప్రవచినా?!
ఆనేర్పు వాళ్లదే!
ఆ ఓర్పు వాళ్లదే!

మన మధ్యే మసలే
సాదా శీలురుగా
కాని
అసాధారణ సృజన శీలురు
నిర్విరామ పఠన సంపన్నులు
మనోవైజ్ఞానిక పథికులు

సర్వ శ్రేయోభిలాషులు
ఈ జాతికి శిల్పులు
దేశానికి దార్శనికులు!

# కేంద్ర బడ్జెట్ విశ్లేషణ...






కె.సురేష్‌కుమార్
యుటీయఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

సార్వత్రిక ఎన్నికల అనంతరం జూలై 23న లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. సందర్భంగా బడ్జెట్ గురించి ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొన్ని అంశాల గురించి తెలుసుకుందాం.

ఒక నిర్దిష్ట కాలానికి ఆశించిన ఆదాయం మరియు వ్యయం ను వివరించే ఆర్థిక ప్రణాళికనే బడ్జెట్ అంటారు. సహజంగానే అటు పార్లమెంటులో, ఇటు అసెంబ్లీలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరము ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను ప్రవేశపెట్టి ఆమోదించడం పరిపాటి. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయానికి ఎన్నికల నగారా మోగితే అప్పుడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఇందులో ఆదాయ వివరాలు ఏమీ ఉండవు, రాబోయే కాలానికి వ్యయం కు సంబంధించిన వివరాలు మాత్రమే ఉంటాయి. ఆర్థిక సంవత్సరం మధ్యలో బడ్జెట్ ప్రవేశ పెట్టాల్సి వస్తే దానిని మధ్యంతర బడ్జెట్ అని అంటారు. ఇందులో తప్పనిసరిగా వార్షిక బడ్జెట్ లాగే ఆదాయ వ్యయాలు చూపిస్తారు. ఇక బడ్జెట్ లో ఆదాయము మరియు వ్యయం రెండు దాదాపు సమానంగా ఉంటే దీనిని సంతులిత (balanced) బడ్జెట్ అంటారు. వ్యయం కన్నా ఆదాయం ఎక్కువగా ఉంటే ఆ బడ్జెట్ ను మిగులు (surplus) బడ్జెట్ అంటారు. ఆదాయం కన్నా వ్యయం ఎక్కువగా ఉంటే అందులో రెవెన్యూ లోటు ఉంటుంది గనుక దీన్ని లోటు (deficit) బడ్జెట్ అంటారు.

మనదేశంలో పార్లమెంటు మరియు అసెంబ్లీలలో రెండింటి లోనూ బడ్జెట్ ప్రవేశ పెట్టడం రాజ్యాంగం ప్రకారం తప్పనిసరి. సహజంగా బడ్జెట్‌కు ఒకరోజు ముందు పార్లమెంటులో ఆర్థిక సర్వే ప్రవేశపెడతారు. కానీ అసెంబ్లీలో అయితే బడ్జెట్ తో పాటు సోషియో ఎకనామిక్ అవుట్ లుక్ డాక్యుమెంటును ఇస్తారు. దేశంలోని ఆర్థిక పరిస్థితి, ఆదాయ వనరులు మరియు వ్యయం చేయాల్సినటువంటి అవసరాలు ఆయా రంగాల వారీగా విశ్లేషణ, బడ్జెట్‌లో పొందు పరిచాల్సిన అంశాలను వివరించేది ఆర్థిక సర్వే. గనుక, బడ్జెట్ ను ఆర్థిక సర్వే వెలుగులో పరిశీలించి విశ్లేషించాలి.

ప్రభుత్వానికి ఆదాయం ప్రజల నుండే వస్తుంది. ఇది మూడు రకాలుగా వస్తుంది.

1) ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారా ప్రత్యక్ష పన్నుల కన్నా పరోక్ష పన్నులే ఎక్కువగా ఉంటాయి.
2) ప్రభుత్వ పెట్టుబడుల ద్వారా మరియు డిజిన్వెస్ట్మెంట్ ద్వారా పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వస్తుంది.

వ్యయం కూడా ప్రభుత్వానికి మూడు విధాలుగా ఉంటుంది. 1) రోజువారీ ఖర్చులు 2) మూలధన వ్యయం (క్యాపిటల్ ఎక్స్పెండిచర్).. లాభాల సంపాదనకై పెట్టుబడులు పెట్టడం. 3) ప్రభుత్వ వ్యయ ప్రణాళికలు..

బడ్జెట్‌లో ఏపీ, బీహార్ కు మిగతా రాష్ట్రాల కంటే ఎక్కువ నిధులు కేటాయించారని ప్రచారం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు ఏ మేరకు అధిక కేటాయింపులు ఉన్నాయో చూద్దాం. పూర్ణోదయ పథకం కింద ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక నిధులు, ఉత్తరాంధ్ర, ప్రకాశం, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ నిధులు, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో చెప్పిన హామీల అమలుకు తగిన నిధులు, అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు, పోలవరం పూర్తికి ప్రత్యేక నిధుల సహకారం, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో కొప్పర్తికి నిధులు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ లో ఓర్వకల్లుకు నిధులు వంటి కేటాయింపులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చారు.

అదే బీహార్‌కు చూస్తే రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు 26 వేల కోట్ల రూపాయలు, విద్యుత్ ప్రాజెక్టుకు 21.4 వేల కోట్ల రూపాయలు, వరద నియంత్రణ మరియు నీటిపారుదలకు 11.5 వేల కోట్ల రూపాయలు, వెరసి 59 వేల కోట్ల రూపాయలు తో పాటు నలంద, రాజ్ గిర్, గయ కారిడారు, మహబోధ్ కారిడార్ వంటి ఆధ్యాత్మిక టూరిజం మరియు రైల్వేలు వంటివి కలిపితే దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ను బీహార్ కు కేటాయించారు. కానీ, ఆంధ్రప్రదేశ్ కు ఫలానా దానికి ఇన్ని వేల కోట్లు కేటాయిస్తున్నామని గణాంకాల రూపంలో నిధుల స్పష్టత లేదు.

అమరావతి నిర్మాణానికి మల్టీ లేటరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ద్వారా 15 వేల కోట్ల రూపాయలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇది గ్రాంట్ రూపంలో ఇస్తున్నట్టు స్పష్టంగా చెప్పలేదు. అప్పు రూపంలో ఇచ్చిన దాని వడ్డీలు ఎవరు కట్టాలో చెప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తాము 50 వేల కోట్లు అడిగామని, తొలి విడతగా 15 వేల కోట్లు ఇప్పించారని ప్రచారం చేస్తున్నవి. ఇది అప్పు రూపంలోనే నైతే మనకు ఒరిగేదేమీ లేదు. ఇది గ్రాంటు అని ప్రచారం జరిగింది. 15 వేల కోట్లు అనేది బడ్జెట్ కేటాయింపులు లేవు. కనుక, ఆయా సంస్థల ద్వారా ఇస్తారు. దీన్ని 30 ఏళ్ల తర్వాత తీర్చుకోవచ్చుని చెబుతున్నారు. 90% కేంద్రమే చెల్లిస్తుంది అనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇంతకుముందు రాజధానికి చేసిన 10% ఖర్చు మినహాయించుకుని మిగిలింది ఇస్తారని ప్రచారం చేస్తున్నారు. కానీ 15 వేల కోట్లు ఇవ్వడం భారమే తప్ప మరొకటి కాదు. ఆర్.బి.ఐ

21 వేల కోట్ల డివిడెంట్ కేంద్రానికి ఇచ్చింది. మధ్యంతర బడ్జెట్‌లో ఒక లక్ష కోట్లు ఇస్తానని చెబితే అదనంగా ఒక లక్ష కోట్లు ఇచ్చింది. ఈ అదనపు లక్ష కోట్ల నుండి 15 వేల కోట్లు అమరావతికి ఇవ్వవచ్చు. బడ్జెట్ నుండి ఎందుకు ఇవ్వరు? అప్పు ఇప్పించడ మేంటి? ఇక పోలవరం సంబంధించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అది కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. కానీ, దాని కేటాయింపులు ఎంత అనే స్పష్టత ఏ మాత్రం లేదు. ఇరిగేషన్ కాంపోనెంట్ అంటున్నారు. అందులో భూసేకరణ, పునరావాసం బాధ్యత గురించి ప్రస్తావలేదు. కేటాయింపులు కూడా స్పష్టంగా ఇవ్వలేదు. ఇంతకుముందు కూడా నాబార్డు ద్వారా ఇచ్చారు. దాన్ని కేంద్రం తీరుస్తుంది. దీనిలో నిర్వాసితుల భాగాన్ని పూర్తిగా వదిలేశారు. విశాఖ ఉక్కుకు గతం కంటే 63 కోట్లు, పోర్టుకు 123 కోట్లు తగ్గింది. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇస్తామన్నారు. కానీ, ఎంత? అనే స్పష్టత లేదు. వెనకబడిన ప్రాంతాలకు ఇచ్చిందేమీ లేదు. కొత్తగా ఏమిటంటే ప్రకాశం జిల్లాను అందులో చేర్చారు. విభజన చట్టం హామీలను పదేళ్లలో ఎందుకు అమలు చేయలేదో చెప్పకుండా, అవి చేస్తామని బడ్జెట్లో చెప్పడం విపరీతం. ఒకవేళ చెప్పినా, ఏమి చేస్తారో, ఎంత కేటాయిస్తారో చెప్పకపోవడం మరీ విడ్డూరం. వెనుకబడిన పారిశ్రామిక కారిడార్ల ప్రాసెస్ నడుస్తోంది. విసిఐసి, బిసిఐసి, ఎస్బిఐసి కారిడార్లు ఉన్నాయి.

విద్యా సంస్థల ఏర్పాటు కేంద్రం బాధ్యత. వీటికి కొద్ది మొత్తాలను మాత్రమే కేటాయించారు. పదేళ్లలో నత్తనడక నడుస్తున్నాయి. గిరిజన, సెంట్రల్ యూనివర్సిటీకి క్యాంపస్‌లు లేవు. ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి సదుపాయాలు లేవు. ప్రత్యేక హెూదా అంశాన్ని కూడా మాటమాత్రంగానైనా కేంద్రాన్ని అడగలేదు. రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టుల ప్రస్తావన లేదు. మొత్తంగా చూసినప్పుడు రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదు. వేదాంత చిప్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ మహారాష్ట్ర నుండి గుజరాత్‌కు 33 వేల కోట్ల రాయితీ ఇచ్చి తరలించారు. అలాంటిది ఒకటి ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వవలసి ఉంది. తిరుపతిలో ఎలక్ట్రానిక్ సెమీ కండక్టర్ చిప్ మ్యానుఫ్యాక్చరింగ్ కు కేటాయించి ఉండాలి. ఒడిశాలో అందమైన బీచ్ ల ఏర్పాటుకు కేటాయిస్తామన్నారు. దేశంలో రెండవ పెద్ద కోస్తాగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 974 కిలోమీటర్ల తీర ప్రాంతంలో అలాంటి అనేకమైన బీచ్లు ఉన్నాయి. క్రూయిజ్ టూరిజానికి అవకాశం ఉంది. వాటిని ప్రకటించలేదు. గతంలో అయోధ్య, కాశి లాగా ఇప్పుడు బీహార్ లో ఆధ్యాత్మిక టూరిజంకు కేటాయింపులు చేశారు. అలా ఆంధ్రప్రదేశ్‌లోనూ తిరుపతి, అమరావతి, సింహాచలం, అంతర్వేది, ద్రాక్షారామం వంటి వాటిని ఆధ్యాత్మిక టూరిజంగా అభివృద్ధి చేసేందుకు తగిన కేటాయింపులు చేయవచ్చు. అలా చూస్తే బీహార్ తో పోల్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ కు తక్కువ కేటాయింపులే కాదు, అసలు స్పష్టమైన కేటాయింపులు లేవు.

దేశవ్యాప్తంగా చూసినప్పుడు పారిశ్రామికవేత్తలకు లాభాలు ఉన్నాయి, మరి ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ఆర్థిక సర్వే చెప్పింది. బడ్జెట్ లో 7000 కోట్ల రెవెన్యూ లోటు చూపించారు. ఇది దాదాపుగా తటస్థ బడ్జెట్ వంటిదే. పదేపదే ఉపాధి, ఉద్యోగాలు అని చెబుతున్నప్పటికీ అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ లేదు, అర్బన్ డెవలప్మెంట్ అన్నారు. 2014లో 100 కొత్త నగరాలు నిర్మిస్తామన్నారు. పదేళ్లలో ఏమీ లేవు. అందులో భాగంగా అమరావతి నిర్మించవచ్చు కదా.

ఎరువుల తయారీకి మూలమైన అమ్మోనియం నైట్రేట్ ధర పెంచారు. ఆహార సబ్సిడీ పై ఏడు వేల కోట్లు తగ్గించారు. పీవీసి పైపులు ధరలు పెరగవచ్చు. దీనివల్ల ఇతర నిత్యవసర వస్తువులు వస్తువుల ధరలు తగ్గే అవకాశం లేదు. విద్య, వైద్యానికి పెద్దగా కేటాయింపులు లేవు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ మొత్తం 32.07 లక్షల కోట్లు తో ప్రతిపాదించింది. మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేసింది. మహిళా అభివృద్ధికి 3 లక్షల కోట్లు, గ్రామీణ అభివృద్ధికి 2.66 లక్షల కోట్లు, ఉపాధి కల్పనకు 2 లక్షల కోట్లు కేటాయించారు.

ఇక మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయ పన్ను మినహాయింపులు ఏమాత్రం వెసులుబాటు లేదు. స్టాండర్డ్ డిడక్షన్ గతంలో రు.50,000 ఉంటే ఇప్పుడు పాతిక వేలు పెంచి 75 వేలు చేశారు. 17500 రూపాయల వరకు రాయితీ అన్నారు. వాస్తవానికి వేతన జీవుల పన్నులు 10 లక్షల పైన ఆదాయం ఉంటే 10000, 15 లక్షల పైన ఆదాయం ఉంటే 17,500 మాత్రం తగ్గుతాయి. అది కూడా పాత రెజిమ్‌లో కాదు, కొత్త రెజిమ్‌లో మాత్రమే. గత పది ఏళ్లుగా ఉద్యోగులంతా గగ్గోలు పెడితే ఈ చిన్న వెసులుబాటు మాత్రం ఇచ్చారు. ధనికులు లేదా కార్పొరేట్లపై పన్ను పెంచి పేదవాడికి రాయితీ ఇస్తే దాన్ని పురోగామి పన్ను అంటారు. కానీ పేదవాడికి పన్నులు పెంచి ధనికులకు మినహాయింపులు ఇస్తే దాన్ని తిరోగామి పన్ను అంటారు. ఇప్పుడు కార్పొరేట్లకు మాత్రం 10 శాతం పన్ను తగ్గించారు. దేశంలో నూతన ఆర్థిక విధానాలు అమలైనప్పటినుండి స్లాబ్‌లో మార్పులు లేవు. చిన్నచిన్న సవరణలు మాత్రం జరిగాయి. కానీ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి రూపంలో ఆదాయాలు పెరిగాయి. ధరల పెరుగుదలకు అనుగుణంగానే ఆదాయం పెరిగినప్పటికీ, పన్ను మినహాయింపులు, స్లాబుల్లో మాత్రం మార్పు లేకుండా పోయింది. మధ్యతరగతి ఉద్యోగులు పన్నుల భారం ఎక్కువైపోతే సేవింగ్స్ చేయలేరు. మధ్యతరగతి ఉద్యోగుల సేవింగ్స్ ఎల్ఐసి, బ్యాంకుల్లో, పిఎఫ్ల రూపంలో ప్రభుత్వ పెట్టుబడులకు ఉపయోగపడతాయి. ఈ ప్రభుత్వము ప్రో కార్పొరేట్, ప్రో ప్రైవేట్ గా ఉన్నది. దారిద్ర్య నిర్మూలన అనే పదం ఎక్కడా ఈ ప్రభుత్వం వాడటం లేదు.

మరోవైపు రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు పాత ప్రభుత్వము ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడితే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వము మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టకుండా అదే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను కొనసాగిస్తూ ఆదాయ వనరులు చూపించకుండా రోజువారీ ఖర్చులు మాత్రం పెడుతూ ఉంది. హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఏవీ ఇప్పటిదాకా అమలు చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం దగ్గర నుండి రావలసిన వాటాలను దక్కించుకోవడంలో, రాబట్టడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం వెనకంజలో ఉండడమే కాకుండా వచ్చిన దాన్ని గొప్పగా వచ్చినట్లు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుంది.

ఏమైనా పన్నుల పోటు తగ్గించుకోవడానికి, ఆయా రంగాలు, ఆయా రాష్ట్రాలు తమ వాటాను దక్కించుకోవడానికి కేంద్రంతో అందరూ కలిసి సంఘటితంగా పోరాడవలసి ఉన్నది.

# ఏమైతే నాకెందుకు



ఎస్.వెంకటేశ్వర్లు
యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

నీ పని నువ్వు చేసుకో... ప్రతిదీ నీకెందుకు ...పోతే పోనీ... చుట్టూ ఏం జరిగితే నీకెందుకు ... నీవేమైనా అరుస్తావా... తీరుస్తావా... ఈ లోకం మొత్తం మారుస్తావా... నీ సంగతి నువ్వు చూసుకో... అయినా నీకు ఈ విషయంలో ఏమి సంబంధం ...నిన్ను అడిగానా ...నువ్వు ఎందుకు మాట్లాడుతున్నావ్... ఈ లోకాన్ని ఉద్ధరిస్తావా ...అనే మాటలు వ్యాఖ్యలు నిరంతరం వింటున్నాం. ఆధునిక భావనలు అభివృద్ధి చెందాల్సిన ప్రాంతంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలు నిరంతరం ఓరెత్తిస్తున్నాయి. ఎవరి పని వారే చేసుకోవాలి ,ఎవరిది వారే కడుక్కోవాలి, ప్రక్కనోడి గురించి పట్టించుకోకూడదు అనే ఒక సంస్కృతి ఈరోజు పెద్ద ఎత్తున మనల్ని ఆవహించింది. ఏ భావాలైతే మనిషిని ఆవహిస్తాయో ఆ భావాలే భౌతిక శక్తిగా మారి ప్రస్తుత సమాజాన్ని మారుస్తాయని ఒక తత్వవేత్త చెబుతారు. వ్యక్తిగత భావాలు ఆవహిస్తే సమిష్టి భావనలతో ఉన్న సమాజాన్ని తుత్తునియలు చేసి వ్యక్తి చుట్టూ, వ్యక్తి అభివృద్ధి చుట్టూ మాట్లాడుకునే సమాజం ఏర్పడుతుంది. అలా కాకుండా అభ్యుదయ భావాలు, సమిష్టి భావనలు మనిషికి ఆవహిస్తే రుగ్మతల సమాజాన్ని పూర్తిగా మార్చి అందరికీ సమాన అవకాశాలు ఇచ్చే సమాజాన్ని సాధిస్తారు. ఏమి జరిగితే నాకెందుకు అనుకునే వాళ్ళ సంఖ్య పెరుగుతుంది. నా వరకు నేను.. నేను... అనే అంశాల వీర విహారం చేస్తున్నాయి.

మానవ సమాజం ఉత్పత్తి ప్రారంభించి ఇప్పటికీ 12000 సంవత్సరాలు మాత్రమే. గతంలో ఆహారాన్ని సేకరించుకోవడం ప్రకృతిలో దొరికిన దానిని తినటం వరకే పరిమితమైన మనిషి, ఉత్పత్తి చేసుకోవడం ప్రకృతిని తనగుణంగా మార్చుకుని తన అవసరాలు కనుగుణంగా నూతన ఉత్పత్తులను తయారుచేసుకోవడం ప్రారంభించారు. ఉత్పత్తి ప్రారంభ దినాలలో సమిష్టిగానే అందరూ కలిసి సమభావనతో, సమాజ అవసరాలను ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలోనే నడిచింది. అంటే సమిష్టి భావనలే ప్రారంభ దినాలలో ఉన్నాయి. మరి ఇప్పుడు వ్యక్తి భావనల చుట్టూ, నీకెందుకులే, నాకెందుకులే అనే అంశం చుట్టూ ఎందుకు మనిషి దిగజారారో తెలుసుకోవాలి.

## ఏది ముందు?

పదార్థం, ఆలోచన ఏది ముందు దానిపై సమాజం రెండు భాగాలుగా విడిపోయింది. ఆలోచన ముందు అనే వాదం భావ వాదం. పదార్థమే ముందు అనే వాదం భౌతిక వాదం. దీనిలో ఏది వాస్తవం అనే దానిమీద పెద్ద తత్వశాస్త్రమే ఉద్భవించింది. మెదడు అనే పదార్థం లేకుండా ఆలోచనలు రావు. అంటే పదార్థమే ముందు అని చెప్పిన భౌతిక వాదమే వాస్తవిక వాదం. సమిష్టి తత్వాన్ని, సమానత్వపు భావనలను, మనిషి శ్రమను గౌరవించేది, అభివృద్ధి పరిచేది భౌతిక వాదమే. వ్యక్తి వాదాన్ని, ఊహాత్మక ఆలోచనను, ప్రశ్నించకుండా వుండే అభివృద్ధి నిరోధక తత్వాలను ముందుకు తీసుకువచ్చేది భావ వాదం.

## చైతన్యం

ప్రతి జీవి తన సుఖవంతమైన జీవనానికి అనుగుణంగా ఆలోచిస్తుంది. వ్యక్తిగత భద్రత, తిండి, ఇల్లు, కెరియర్, బట్టలు, రవాణా సౌకర్యం, నేను బాగుండాలి, నా కుటుంబం అభివృద్ధి చెందాలి, నేను సుఖంగా జీవించాలి ఇది ప్రతి జీవిలో వుండే వ్యక్తిగత చైతన్యం.

తనకు లాగానే సమాజంలో ఇబ్బంది పడేవారు ఉన్నారు. తనకు లాగానే ఇంక్రిమెంట్ రానివారు, బదిలీలు, ప్రమోషన్ల వల్ల ఇబ్బంది పడుతూ ఉంటారు. వారందరినీ కలుపుకుపోయి సాధించుకోవచ్చు అనేది సంఘ చైతన్యం.

మనకు సంఘం ఉన్నట్లే, ఇతర వర్గాలకు సంఘాలు ఉంటాయి. వారికి సమస్య వస్తే పోరాటం చేస్తారు. ఆ పోరాటాలకు మనం సంఘీభావం తెలపాలి. ఆ పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొనాలనే స్పృహ కలిగి ఉండటం లేదా సంఘీభావం తెలపడం సామాజిక చైతన్యం.

సంపద సృష్టించే వారు ఎందుకు పేదలుగా ఉన్నారు. సంపద సృష్టించని వారు ఎందుకు ధనికులుగా, పెత్తనం చేసేవారిగా ఉన్నారు. దోపిడీ చేసేవారు, దోపిడికిగురి అయ్యేవారు.. ఎందుకు ఉన్నారు. అందరూ సమానంగా ఉండే సమాజం సాధ్యం కాదా? లేకుంటే అది ఎలా వస్తుంది? ఈ చైతన్యమే వర్గ చైతన్యం.

అయితే పాలకవర్గం ఆలోచనలు, ప్రయోజనాలే పాలిత వర్గం ఆలోచనలు, ప్రయోజనాలుగా ఉంటాయి. పాలకవర్గ భావజాలం వారి దోపిడీ, మతతత్వం, కార్పొరేటీకరణ, వినిమయ తత్వం ఆలోచనలు మనలను చుట్టుముట్టి ఆకర్షిస్తాయి.

## ప్రపంచీకరణ ప్రభావం

వ్యక్తి చైతన్యం నుండి సంఘ చైతన్యం, తద్వారా సమాజ చైతన్యం అభివృద్ధి చెంది దానినుండి వర్గ చైతన్యం అలవడి, నేటి సమాజంలో రుగ్మతులను తొలగించి సమసమాజం వైపు పయనించాలి. కాని, అలా వెళ్లాల్సిన మనిషిని... ప్రపంచీకరణ భావజాలం సంఘ చైతన్యం నుండి వ్యక్తిగత చైతన్యం వైపు దిగజార్చుతున్నది. సమిష్టిగా సృష్టించిన సంపదను కొందరే అనుభవించేలా వ్యక్తిగత వాదం వైపు తోసుకెళ్తుంది. రోజువారి జీవనంలో బ్రతుకుతూ సైన్స్ ద్వారా అభివృద్ధి అయిన వస్తువుల్ని ఉపయోగిస్తూ సైన్స్‌ని నమ్మకుండా సృష్టి వాదాన్ని ఆచరిస్తారు. మార్కెట్‌లోకి వచ్చిన క్రొత్త వస్తువును కొను, వినియోగించు. మరొక కొత్త వస్తువు వస్తే దానిని కొను. మార్కెట్‌లోకి వచ్చిన కొత్త వస్తువును కొనలేకపోతే నీవు బ్రతికున్నా జీవచ్ఛవంతో సమానం అని ప్రపంచీకరణ చెబుతున్నది.

**వర్గ చైతన్యమే నేటి సమాజాన్ని మారుస్తుందనే భావన ఉపాధ్యాయులు అలవర్చుకోవాలి. వర్గ చైతన్యాన్ని పెంపొందించే సాహిత్యాన్ని చదవాలి. మన ఐక్యఉపాధ్యాయ పత్రిక, వివిధ అభ్యుదయ పత్రికలు అధ్యయనం చేయాలి. ఆ జ్ఞానాన్ని పదిమందికి పంచాలి. జయంతులు, వర్ధంతులు, వివిధ ఆవిర్భావ దినోత్సవాలు, వేడుకలు.... ఇలా ప్రతి సందర్భం ఉపన్యాసాలతో కాకుండా సాంస్కృతిక సమ్మేళనాలుగా నడపాలి.**

UTF FAMILY WELFARE ASSOCIATION, A.P

# యుటియఫ్ కుటుంబ సంక్షేమ సంఘంలో సభ్యులుగా చేరండి

**మిత్రులారా!**



సమున్నత ఆశయం కోసం ఏర్పడ్డ యుటిఎఫ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ మహాసభలకు సిద్ధపడుతున్నది. రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాలలో అగ్రగామిగా యుటిఎఫ్‌ను నిలబెట్టడంలో వెన్నుముకలా వ్యవహరిస్తున్న కార్యకర్తల త్యాగాలు, పోరాటపటిమతోబాటు సభ్యుల ఆదరాభిమానాలు, కృషి మరువలేనివి. వీరి కోసం రాష్ట్ర స్థాయిలో కుటుంబ సంక్షేమ పథకం ప్రారంభించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ పథకం విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం కేంద్రంగా 2024 ఆగస్టు 10 నుండి ప్రారంభమవుతుంది.

దీని లక్ష్యం ... సభ్యులు మరణానంతరం వారి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు మరియు దీర్ఘకాలిక తీవ్ర అనారోగ్య సందర్భంలో ఆర్థిక సహకారం అందించడం.

**సభ్యులుగా చేరుటకు...**

రాష్ట్ర/జిల్లా ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కౌన్సిలర్లు, ఐక్యఉపాధ్యాయ, ప్రచురణ, ఆడిట్ కమిటీ సభ్యులు, సంక్షేమ సంఘం డైరెక్టర్లు, అనుబంధ కమిటీల కన్వీనర్లు, ఉపాధ్యాయ వృత్తి నుండి రిటైర్మెంట్ 65సం౹౹లోపు వయసున్న రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మరియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన వారు ఈ పథకంలో సభ్యులుగా చేరుటకు అర్హులు.

**సభ్యునిగా కొనసాగింపు...**

ప్రతి సంవత్సరం మార్చి 31 నాటికి సంఘీభావ విరాళం మొత్తం చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలి. సకాలంలో రెన్యూవల్ కానివారు రూ.50లు చెల్లించి ఏప్రిల్ 30లోగా సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవచ్చు.

75 సంవత్సరాలు పూర్తయిన వారు, రెన్యూవల్ కానివారు, రాజీనామా, క్రమశిక్షణ కారణంగా యుటిఎఫ్ సభ్యత్వం కోల్పోయిన వారు సభ్యత్వం కోల్పోవుదురు.

**సంక్షేమ నిధి...**

ప్రతి సభ్యుడు మొదటి డిపాజిట్ 2500, నిర్వహణ ఖర్చులు వంద రూపాయలు మొత్తం 2600 రూపాయలు చెల్లించాలి. పై విధంగా వచ్చిన సొమ్ము, బహుమతులు, విరాళాలు, బ్యాంకు వడ్డీ ద్వారా వచ్చిన మొత్తంతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయబడుతుంది.

**సహాయ నిధి చెల్లించుట...**

సభ్యులు చనిపోయినప్పుడు పథకం నాటికి పథకంలో గల సభ్యుల సంఖ్యననుసరించి రూ.500 చొప్పున చెల్లించగా వచ్చిన సొమ్ము **రూ.5,00,000లు వరకు**, తీవ్ర అనారోగ్యానికి పాలైనప్పుడు **రూ.1,00,000లు వరకు** నిబంధనలను అనుసరించి చెల్లించబడుతుంది.

**డిపాజిట్ తిరిగి చెల్లించుట...**

75సం౹౹లు నిండిన సభ్యులు, ఇతర కారణాల వల్ల సభ్యత్వం కోల్పోయిన వారికి డిపాజిట్ సొమ్ము దరఖాస్తు చేసిన 30 రోజులు ఇవ్వబడుతుంది.

**మిత్రులారా !**

అత్యంత ప్రతిష్టాత్మకమైన యుటిఎఫ్ రాష్ట్ర కుటుంబ సంక్షేమ సంఘంలో సభ్యులుగా చేరి పథకాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

**అప్లికేషన్ కొరకు జిల్లా ప్రధానకార్యదర్శిని సంప్రదించగలరు.**

# ప్రాతినిధ్యాలు

**06.08.2024**

పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేస్తున్నట్లుగా పాఠశాల విద్యాశాఖ ప్రకటన చేసి TIS ద్వారా సమాచారం తెప్పించుకుని ఉన్నారు. ముందుగా మండల స్థాయిలో సర్దుబాటు చేసిన తరువాతనే మిగిలిన వారిని ప్రక్క మండలానికి, అప్పటికీ మిగిలి వుంటే ఎడ్యుకేషన్ డివిజన్ స్థాయిలో పని సర్దుబాటు గతంలో చేసేవారు. ఇప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించాలని కోరుచున్నాము.

ముఖ్యంగా జిఓ ఎంఎస్ నం.117, తేదీ.10.06.2022ని రద్దుచేసి ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేస్తారని ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు. కావున, జిఓ నం.117పై ఒక స్పష్టత ఇచ్చిన తరువాత గతంలో మాదిరి మండల స్థాయిలో, ప్రక్క మండల స్థాయిలో లేదా ఎడ్యుకేషన్ డివిజన్ స్థాయిలో పని సర్దుబాటు పారదర్శకంగా నిర్వహించి విద్యార్థుల విద్యకు తగు న్యాయం చేయవలసిందిగా కోరుతూ కమీషనర్ & డైరక్టర్‌కు మరియు ఆగష్టు 9న మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**06.08.2024**

13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌ను 26 జిల్లాలుగా మార్పు చేసిన సందర్భంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని గణపవరం మండలంను ఏలూరు జిల్లా పరిధిలోకి తీసుకువచ్చి యున్నారు. తదుపరి గణపవరం మండల ప్రజల కోరిక మేరకు గణపవరం మండలంను ఏలూరు జిల్లా పరిధి నుండి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోకి మార్పు చేసి యున్నారు. కాబట్టి, గణపవరం మండలంను పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం ఎడ్యుకేషన్ పరిధిలోకి మార్పు చేయాలని గతంలో ప్రాతినిధ్యం చేసియున్నాము. అయితే, ఇప్పటికీ భీమవరం ఎడ్యుకేషన్ డివిజన్ పరిధిలోకి గణపవరం మండలంను మార్పు చేసి యుండలేదు. గణపవరం మండల ఉపాధ్యాయులు ఏలూరు జిల్లా సమావేశాలకు, ఇటు పశ్చిమగోదావరి జిల్లా సమావేశాలకు ఒకేసారి వెళ్లవలసి వస్తున్నది. ఒకేసారి ఇద్దరు జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలు అమలు పరచవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. దీనివలన గణపవరం మండలంలోని ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.

కావున గణపవరం మండల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరినీ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఎడ్యుకేషన్ డివిజన్ పరిధిలోకి తక్షణం మార్పు చేయవలసిందిగా కోరుతూ కమీషనర్ & డైరక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**09.08.2024**

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని లోగడ మీరు తీసుకున్న నిర్ణయం ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఎదగడానికి దోహదం చేసింది. సక్సెస్ పాఠశాలల పేరిట ఏర్పాటు చేసిన ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు వారికి నచ్చిన మీడియంలో చదువుకునే అవకాశం ఉండేది. దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తమ పిల్లలను అందుబాటులో వున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివించు కునేందుకు మొగ్గుచూపే వారు. గత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ విద్యా సంవత్సరం నుండి 10వ తరగతి విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలోనే పరీక్షలు వ్రాయవలసి ఉంటుంది. కాని, అలా వ్రాయడానికి విద్యార్థులు సిద్ధంగా లేరు. కనుక గత ప్రభుత్వ నిర్ణయాన్ని పున:సమీక్షించ వలసిందిగా కోరుచున్నాము.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషు మీడియంతో బాటు మాతృభాష మీడియంలో కూడా చదువుకునే అవకాశాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నాము. మరియు ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలు యధావిధిగా తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలలో జరిపేందుకు విద్యాశాఖకు తగు ఆదేశాలు ఇవ్వ గోరుతూ మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**09.08.2024**

1998, 2008 డిఎస్‌సిలలో సెలక్ట్ అయి ఉద్యోగాలు పొందలేకపోయిన వారిని మినిమమ్ టైంస్కేల్‌తో ఉపాధ్యాయులుగా నియమించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు 2008 డిఎస్‌సికి సంబంధించి 1,964మంది, 1998 డిఎస్‌సికి సంబంధించి 4,072మంది ఉపాధ్యాయులుగా నియామకం పొందారు. ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ 60 నుండి 62 సం॥లకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం మినిమమ్ టైంస్కేల్ ఉపాధ్యాయులకు వర్తింపజేయ లేదు. ఈ కారణంగా చాలా తక్కువ సర్వీస్‌తో రిటైర్ అవ్వడంతోబాటు, రిటైర్‌మెంట్ అనంతరం ఎటువంటి ప్రభుత్వ పెన్షన్ పొందే పరిస్థితి లేదు.

కావున మినిమమ్ టైంస్కేల్ ఉపాధ్యాయుల పదవీ విమరణ వయసు 62 సం॥లకు పొడిగిస్తూ తగు ఉత్తర్వులు జారీచేయ గోరుతున్నాము. మరియు వారి సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేసే విధానం ఆలోచింప గోరుతూ మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**09.08.2024**

మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీస్‌లను విద్యాశాఖ పరిధిలోకి తీసుకువచ్చారు. విద్యాశాఖ పరిధిలోకి వచ్చిన కారణంగా ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు పొందే అన్ని సౌకర్యాలు మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తున్నాయి. వారి సర్వీస్ రూల్స్ కూడా ఇటీవల విద్యాశాఖ జారీ చేసింది.

మున్సిపల్ హైస్కూల్స్‌లో కూడా తరగతులు బోధించేందుకు అవసరమైన పోస్టులను సెకండరీ గ్రేడ్ నుండి స్కూల్ అసిస్టెంట్లుగా

అప్‌గ్రేడ్ చేసి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చునట్లు విద్యాశాఖను ఆదేశించవలసిందిగా కోరుతున్నాము.

విద్యాశాఖ పరిధిలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం అమలు జరుగుట లేదు. దీనిపై విద్యాశాఖ ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అది తమ పరిధి కాదని మున్సిపల్ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాల్సి వుంటుందని చెబుతున్నారు. ఈ కారణంగా సుమారు 6500మంది ఉపాధ్యాయులు పలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం గతంలో మున్సిపల్ కమీషనర్ల పరిధిలో నిర్వహించిన పిఎఫ్ ఖాతాల్లోని మొత్తాలను సైతం తమ అవసరాలకు తీసుకోలేకుండా ఉన్నారు.

అట్లే మున్సిపల్ ఉపాధ్యాయులకు గత 16 సం॥ల నుండి సాధారణ బదిలీలు జరుగలేదు. కాబట్టి ఈ ఈ విద్యా సంవత్సరంలోనైనా మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టేందుకు విద్యాశాఖకు తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతూ మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**09.08.2024**

రాష్ట్రంలో అమలు జరిపిన విద్యారంగ సంస్కరణల ఫలితంగా రాష్ట్ర విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలపై తలిదండ్రుల విశ్వాసం సడలిపోతున్నది. ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయి. పరిస్థితులు విషమించకముందే ప్రభుత్వం మేల్కొని పరిస్థితులు చక్కదిద్దాలి.

అలాగే వివిధ మేనేజ్‌మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్నాయి. పెరిగిన పనిభారంతో బాటు సమస్యలు పరిష్కారంకాక వారిలో అసంతృప్తి తీవ్రస్థాయిలో ఉన్నది. కనుక, ఈ క్రింది సమస్యలు అన్నిటికి తగిన పరిష్కారం చూపవలసిందిగాను, తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవలసిందిగా కోరుతున్నాము.

(1) జిఓ 117 రద్దు చేసి జిఓ ఎంఎస్ నం.53, తేదీ.12.10.2020 ప్రకారం టీచర్లను కేటాయించాలి.
(2) ప్రీప్రైమరితో బాటు 1 నుండి 5 తరగతులను ఒకే పాఠశాలగా నడపాలి.
(3) రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్షా విధానం అమలు చేయాలి.
(4) హైస్కూల్స్‌లో రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలి.
(5) ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలి. పనిభారం తగ్గించాలి.
(6) హైస్కూల్స్‌లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలి.
(7) ఒక కిలోమీటర్ పైబడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి.
(8) స్థానిక ప్రాంతాల పరిస్థితులను బట్టి మధ్యాహ్న భోజన పథకం మెనూ సవరించాలి.
(9) మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి. ప్రమోషన్లు, బదిలీలు వెంటనే జరిపించాలి.
(10) మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలి.
(11) గిరిజన ప్రాంతాలలో ప్లస్ టూ స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలి.
(12) గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలను, భాషా వాలంటీర్లను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి.
(13) కోవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలి.
(14) మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేయాలి. పిజిటిలకు జూనియర్ లెక్చరర్ హోదా కల్పించాలి.
(15) ఎయిడెడ్ నుండి స్థానిక సంస్థలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో అబ్జర్బ్ అయిన ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి.
(16) ఎయిడెడ్ పాఠశాలల ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు గైకొనాలి.
(17) మినిమమ్ టైంస్కేల్ ఉపాధ్యాయుల సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేయాలి.
(18) ప్లస్ టూ పాఠశాలల్లో పిజిటి పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలి.
(19) పాఠశాలలకు రావలసిన అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలి. విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలి.
(20) వేసవి సెలవులలో నాడు-నేడు, ప్లస్ టూ తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు చేయాలని కోరుతూ మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్య మాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా:** "ఐక్యఉపాధ్యాయ" యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్: **ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**




# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు రాజీలేని పోరాటం

యుటిఎఫ్ సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆగస్టు 10న అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్స సభ మరియు రాష్ట్ర విద్యా సదస్సు స్థానిక సత్యసాయి కళ్యాణ మండపంలో జరిగింది. తొలుత యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విద్యా సదస్సుకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

సదస్సు ప్రారంభానికి ముందు యుటియఫ్ ఉపాధ్యాయ ఉద్యమం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన యుటియఫ్ నిర్మాతల చిత్రాల పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షోపన్యాసం చేస్తూ క్రమ శిక్షణకు మారుపేరుగా ఉద్యమ స్ఫూర్తికి మరోపేరుగా వర్ధిల్లిన సంఘం యుటియఫ్ అన్నారు. హక్కులు, బాధ్యతలు నేత్రాలుగా గత 50 సంIIలుగా యుటియఫ్ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య ఉద్యమ తొలినాటి అనుభవాలు అనే అంశంపై ప్రసంగించారు. గత 50 సంIIలుగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా విధానాన్ని పరిరక్షించడానికి ఉపాధ్యాయుల సంక్షేమానికి యుటియఫ్ చేసిన కృషిని వివరించారు. యుటియఫ్ పోరాటానికి అమరజీవులు చేసిన త్యాగాలను నేటి తరం ఉపాధ్యాయులు అందిపుచ్చుకుని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు శ్వేతపత్రాలు - వాస్తవాలు అనే అంశంపై ప్రసంగించారు. నూతన ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రాలలో గత ప్రభుత్వం చేసిన లోపాలు తప్ప ప్రస్తుతం ప్రభుత్వం ఏమి చేయనున్నదో స్పష్టత ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్తమైన ప్రభుత్వ విద్యా విధానాన్ని పరిరక్షించేందుకు ఉపాధ్యాయులు రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఉభయగోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేల్స్, అప్రెంటీస్ విధానం రద్దు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలు, బదిలీలలో కౌన్సిలింగ్ విధానం తదితర సమస్యల పరిష్కారానికి యుటియఫ్ చేసిన కృషిని వివరించారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ సంఘ భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి ఇవ్వాలని, పెండింగ్‌లో వున్న ఆర్థిక బకాయిలను చెల్లించాలని ఇందుకు జరిగే పోరాటాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యుటియఫ్ కుటుంబ సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం యుటియఫ్ స్వర్ణోత్సవాల కోసం ఉద్యమ గీతాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు ఎన్.అరుణకుమారి, బి.లక్ష్మిరాజా, ఎస్.పి.మనోహర్ కుమార్, టి.అన్నారాము, ఎస్.ఎస్.నాయుడు, ఎస్.జ్యోతిబసు, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం. హనుమంతరావు, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పెంకే వెంకటేశ్వర రావు, టి.చక్రవర్తి, కె.నగేష్, పి.జయకర్, ఏ.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సు ముందు అమలాపురం పట్టణంలో యుటియఫ్ ర్యాలీ అత్యంత ఉత్సాహంగా సాగింది. అరుణపతాకాలను రెపరెపలాడిస్తూ యుటియఫ్ జిందాబాద్ అంటూ నిర్వహించిన ర్యాలీ పుర వీధుల్లో సాగింది.

**కవిత**

## మీరు నేర్చుకోండి

**- సి.వి.కృష్ణయ్య** విజయవాడ

నా చేయి వదలండి
నేను నడవగలను
మీరు మాట్లాడకండి
నన్ను మాట్లాడనివ్వండి
మీరు ప్రశ్నించకండి
ప్రశ్నలు నన్ను అడగనివ్వండి
జవాబులు మీరు చెప్పకండి
నన్ను ఆలోచించుకోనివ్వండి
తప్పులు మీరు సరిచేయకండి
నా తప్పులు నన్ను సరిదిద్దుకోనివ్వండి
నేర్చుకోవడం ఎలాగో నాకు తెలుసు
ఎలా నేర్వాలో మీరు నేర్చుకోండి

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి




ప్రపంచీకరణ విధానాల వల్లే అప్పులు పెరిగిపోతున్నా యని ఆర్థిక విశ్లేషకులు వి.రాంభూపాల్ అన్నారు. 'రాష్ట్ర ఆర్థిక శ్వేత పత్రం- వాస్తవాలు' అనే అంశంపై యుటిఎఫ్ ఆధ్వర్యాన రాష్ట్ర విద్యా సదస్సు జూలై 28న వైఎస్ఆర్ జిల్లా కడపలోని ఎస్.వి.ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా అధ్యక్షతన జరిగిన సదస్సులో రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక శ్వేత పత్రం వాస్తవాలకు విరుద్ధంగా ఉందన్నారు. 2014-19లో అద్భుతమైన అభివద్ధి జరిగినట్లు శ్వేత పత్రంలో పేర్కొన్నారని.. రాజధాని, పోలవరం, వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ ఇవ్వకుండా ఎలా అభివద్ధి చెందిందో చెప్పాలన్నారు. కేంద్ర బడ్జెట్లో రాజధానికి రూ.15 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించ లేదని, వివిధ సంస్థల ద్వారా ఇప్పిస్తామని మాత్రమే చెప్పారని గమనించాలన్నారు.

ప్రత్యామ్నాయ విద్యా విధానంపై యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల విలీనం నష్టదాయ కంగా మారాయని తెలిపారు. విద్యారంగ సంస్కరణలను తక్షణమే రద్దు చేసి ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ నిర్మించాలని కోరారు. జిఒ నంబర్ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. హక్కులు, బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ సదస్సులో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, స్థానిక జిల్లాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడాలి




సంస్కృతి అనేది మానవులు సృష్టించిన సంపద. దీనిని పరిరక్షించుకోవడం ద్వారానే మానవ అభివృద్ధి జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో సాంస్కృతికరంగం-ఉపాధ్యాయుల పాత్ర అంశంపై నంద్యాల నేషనల్ పీజీ కళాశాలలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ అధ్యక్షతన సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా వెంటేశ్వర్లు ప్రపంచీకరణ ప్రభావం వల్ల సమిష్ట భావన స్థానంలో వ్యక్తిగత ఆలోచనలు పై చేయి సాధిస్తున్నాయి. దీని ప్రభావం వల్ల సంఘాల కార్యక్రమాలలో, పోరాటాలలో ఉపా ధ్యాయులు పాల్గొనడం తగ్గింది. గతంలో సాధించుకున్న హక్కులు కోల్పోవడమే కాక కొత్త హక్కులు సాధించుకోవడం సాధ్యం కావు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగంలో ప్రవేశపెట్టిన ఏకపక్ష సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ బలహీన పడిందని విమర్శించారు. విద్యా సంస్కరణలలో భాగంగా తెచ్చిన సర్కులర్ 172, జిఒ 117లో ఇంగ్లీషు మీడియం మాత్రమే ప్రవేశపెట్టిన పరిణామాల వల్ల 13 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయన్నారు. 4,600 పాఠశాలలలో ఒకటి రెండు తరగతి పిల్లలు సింగిల్ డిజిట్లో మాత్రమే ఉన్నారని, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడినివిడిచి రెండు లక్షలకు పైగా విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారని తెలిపారు. సిబిఎస్ఇ పరీక్షా విధానం, ఎన్ సిఆర్ టి సిలబస్ వల్ల పాఠశాలలలో గందరగోళం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ మీడియంలలో పరీక్షా విధానం ఉండాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడి బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం 1-5 తరగతులు ప్రాథమిక పాఠశాలలుగా ఉంచాలని సమాంతర మీడియం లను కొనసాగించాలని, రాష్ట్రమంతా ఒకే సిలబస్ అమలు చేయాలన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం మునిసిపల్ ఉపాధ్యాయులను పాఠశాల విద్యా పర్యవేక్షణలోకి తెచ్చారని, దీనివల్ల మున్సిపల్ ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు వర్తిస్తాయని తెలిపారని చెప్పారు. ఆచరణలో డిడిఒ పవర్ తప్ప బదిలీలు ప్రమోషన్లు అప్ గ్రేడేషన్, పిఎఫ్ ఖాతాలు అమలు కాలేదని చెప్పారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ గిరిజన, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : ఒక ఉద్యోగి 24 సం॥ల స్కేలు తీసుకున్నారు. 1-7-2018కి ముందే 30 సం॥ల సర్వీస్ పూర్తిచేసుకుని వున్నారు. ప్రస్తుతము అదే కేడర్‌లో పనిచేస్తున్నారు. వారికి 30 సం॥ల ఇంక్రిమెంట్ వస్తుందా?

**- చక్రవర్తి,** తెనాలి

**జవాబు** : వస్తుంది. 1-7-2018 నుండి 30 సం॥ల ఇంక్రిమెంట్ మంజూరు చేసి ఆర్థిక లాభం 1-1-2022 నుండి ఇవ్వవలసి వుంటుంది.

**ప్రశ్న** : ఉపాధ్యాయుని మెడికల్ లీవులో ఉండగా అబార్షన్ అయింది. అబార్షన్ ముందు వరకు మెడికల్ లీవుగాను, తదుపరి అబార్షన్ లీవు పెట్టుకోవచ్చా? విధులలో చేరి పెట్టుకొనలా?

**- కె.నరసింహం,** కర్నూలు

**జవాబు** : విధులలో చేరాల్సిన అవసరం లేదు. కమ్యూటెడ్ లీవుకు కొనసాగింపుగా అబార్షన్ సెలవు మంజూరు చేయ వచ్చును.

**ప్రశ్న** : ఏపిజిఎల్ఐ ప్రీమియం ముగిసింది. మెచ్యూరిటీ అయిన బాండుకు ఏ విధంగా దరఖాస్తు చేయాలి?

**- బి.నాగరాజు,** విశాఖపట్నం

**జవాబు** : మెచ్యూరిటీ అయిన బాండు నిధి పోర్టల్‌లో డిడిఓ లాగిన్ ద్వారా ఏపిజిఎల్ఐకి పంపుకుంటే వారు సొమ్ము మంజూరు చేసి తిరిగి డిడిఓ నిధి పోర్టల్‌కి వస్తుంది. అక్కడ బిల్లు జనరేట్ చేస్తే సిఎఫ్ఎంఎస్‌కి వచ్చి డిడిఓ ఆథరైజేషన్ చేసిన తర్వాత సిఎఫ్ఎంఎస్‌కి పంపబడి సొమ్ము ఖాతాలో జమ చేయబడుతుంది.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు అర్ధజీతపు సెలవుగా ఇప్పటికి 220 రోజులు వాడుకున్నారు. ఇంకా ఇరవై రోజులే వాడుకో వాలని అంటున్నారు. అంతకుమించి వచ్చే అర్ధజీతపు సెలవు రద్దు అయిపోతుందా?

**- ఎస్.మాధవి,** నెల్లూరు

**జవాబు** : ఉద్యోగి అర్ధజీతపు సెలవుగా వాడుకుంటే అతనికి నిల్వ ఉన్న మొత్తం వాడుకోవచ్చు. ఎలాంటి సీలింగ్ లేదు, కమ్యూటెడ్ సెలవుగా వాడుకుంటే సర్వీస్ మొత్తంలో 240 రోజులు వాడుకోవలసి వస్తుంది.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయిని 13.6.2024 నుండి 8.8.2024 వరకు శిశు సంరక్షణ సెలవులో ఉన్నారు. ఆమె ఇంక్రిమెంట్ జులై మాసంలో ఉన్నది. ఆమెకు ఇంక్రిమెంట్ ఎప్పటి నుండి ఇవ్వాలి?

**- సి.పి.వి.శర్మ,** శ్రీకాకుళం

**జవాబు** : ఇంక్రిమెంట్ జూలై మాసం నుండి మంజూరు చేస్తూ ఆర్థిక లాభం ఆమె విధులలో చేరిన రోజు నుండి ఇవ్వ వలసి వుంటుంది.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 8 రోజులు సమైకాంధ్ర సంపాధిత సెలవు పెట్టారు. మధ్యలో రెండు రోజులు సెలవులు వచ్చాయి. ఆ రెండు రోజులు కూడా సంపాదిత సెలవు మంజూరు చేస్తారా? లేదా పర్మిషన్ ఇస్తారా?

**- పి.మల్లిఖార్జున రావు,** చిత్తూరు

**జవాబు** : సమైకాంధ్ర సంపాదిత సెలవు నగదుగా మార్చుకోవడం మినహా మామూలు సంపాధిత సెలవుగానే పరిగణించ బడుతుంది. అందువలన మధ్యలో వచ్చిన సెలవులు సంపాధిత సెలవుగానే మంజూరు చేయాలి.

**ప్రశ్న** : పెన్షనర్లకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితి ఎంత వరకు ఉంటుంది?

**- కె.వెంకటేశ్వరరావు,** చిత్తూరు

**జవాబు** : ప్రభుత్వ ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం.74 హెచ్ఎఫ్ఎన్ డిపార్ట్‌మెంట్; తేదీ.15.03.2005 ప్రకారం పెన్షనర్స్‌కు మరియు ఉద్యోగులకు 2 లక్షల వరకు గరిష్ఠ ప్యాకేజి చికిత్సలను పొందవచ్చును.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 30 నవంబర్ 2024 పదవీ విరమణ పొందుతున్నారు. అతనికి డిసెంబర్ 1న వార్షిక ఇంక్రిమెంట్ ఉన్నది. ఆ ఇంక్రిమెంట్ పెన్షన్‌కు లెక్కిస్తారా?

**- డి.రాజశేఖర్,** పొదిలి

**జవాబు** : రివైజ్డ్ పెన్షన్ రూల్స్ 1980 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జిఓ ఎంఎస్ నం.235 ఫైనాన్స్, తేదీ.29.10.1998 ప్రకారం పదవీ విరమణ పొందిన మరుసటి రోజు వార్షిక ఇంక్రిమెంట్ వుంటే ఆ ఇంక్రిమెంట్‌ను నోషనల్ పేగా మంజూరు చేసి పెన్షన్‌కు లెక్కిస్తారు.

**ప్రశ్న** : ఓ ఉద్యోయునికి 45 సం॥ వయస్సు నిండినది. డిపార్ట్‌మెంట్ పరీలు ఉత్తీర్ణత కాలేదు. ప్రమోషన్‌కు అర్హత వుంటుందా?

**- జి.సాంబశివరావు,** నెల్లూరు

**జవాబు** : జిఓ ఎంఎస్ నం.225 జిఏడి; తేదీ.18.05.1999 ప్రకారం 45 సం॥లు నిండిన ఉపాధ్యాయునకు / ఉద్యోగికి డిపార్ట్‌మెంట్ పరీక్షలు ఉత్తీర్ణత కాకపోయినా ప్రమోషన్ అర్హతలు ఉంటే మొదటి ప్రమోషన్ ఇవ్వవచ్చు.




**అనకాపల్లి**

ఉపాధ్యాయుల సర్దుబాటు జిఓ 117 రద్దు చేయాలని యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంటి చిన్నబ్బాయి డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి అధ్యక్షతన స్థానిక సిఐటియు ఆఫీసులో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడుస్తున్నా పాఠశాల విద్య సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాల విద్యాశాఖలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కట్టా శ్రీను, గాయత్రి, జిల్లా కార్యదర్శులు దొగ్గా శ్రీను, జిఎస్ ప్రకాష్, కోశాధికారి జోగా రాజేష్, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి కార్యకర్తలంతా సంసిద్ధం కావాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణ్ కుమారి పిలుపునిచ్చారు. యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పి జయకర్ అధ్యక్షతన ఆగస్టు 15న రాజమండ్రి




యుటిఎఫ్ హోమ్‌లో జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. అరుణకుమారి మాట్లాడుతూ ఎంతోమంది ఉపాధ్యాయనేతల త్యాగాల ఫలితం ఈ 50 సం॥ల యుటిఎఫ్ తేజం అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధానకార్యదర్శి ఏ షరీఫ్ మాట్లాడుతూ విద్యాశాఖ చేస్తున్న అసంబద్ధ సర్దుబాట్లను తిప్పికొట్టడానికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి యుటిఎఫ్ చేపడుతున్న దశలవారి పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అసోసియేట్ రాంబాబు, మహిళా అసోసియేట్ విజయ్ గౌరీ, కోశాధికారి ఇవిఎస్ఆర్, జిల్లా కమిటీ నాయకులు నాగభూషణం, రమణ, శ్రీనివాస్ మూర్తి, ఎం శ్రీనివాస్, శ్రీమణి, దయానిధి, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

యు.టి.ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు విజయవాడ యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆగస్టు 18న జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరయిన ఎమ్మెల్సీ కె యస్ లక్ష్మణ రావు మాట్లాడుతూ 117 జీవోని రద్దు చేసి, అన్ని ఉపాధ్యాయ ఖాళీలను డియస్సీ ద్వారా భర్తీ చేయాలని, పాఠశాలల విలీన ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ సంఘాలకు కమీషనర్ ఇచ్చిన హామీ మేరకు సర్దుబాటు ఉత్తర్వులు సవరణ చేసి త్వరితగతిన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ యు.టి.ఎఫ్ ఆవిర్భవించి 50 సం॥లు పూర్తి అయిన సందర్భంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. యుటిఎఫ్‌ను రాష్ట్రంలో అతిపెద్ద ఆర్గనైజేషన్ గా నిలపడంలో కృషి చేసిన ఉద్యమ నాయకుల త్యాగాల స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.యస్.ఎల్. యన్.మల్లేశ్వరరావు, యు.టి.ఎఫ్ శాఖల ఆడిట్ విధానం గురించి వివరించారు.

సమావేశంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య,జిల్లా గౌరవాధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు బి. సి. హెచ్.సూర్య నారాయణ, కే.గంగరాజు, డి.హరిప్రసాద్, బి.రెడ్ స్టార్, ఏ.అనంత్ కుమార్, పి.భవాని, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ ఏ.గోపాల కృష్ణ, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు పులి శ్రీనివాసరావు, ఎల్.చంటి, రాష్ట్ర కౌన్సిలర్ జే.గంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

ప్రకాశం జిల్లా ఒంగోలు కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ.వీరారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు సంఘ కార్యకలాపాలను సమీక్షిస్తూ నివేదికను ప్రవేశపెట్టారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని, జీవో నంబర్ 117 ను రద్దు చేయాలని, ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలని తీర్మానించారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.రవి, సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, కోశాధికారి ఎన్.చిన్నస్వామి, రాష్ట్ర కౌన్సిలర్స్, కార్యదర్శులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**కర్నూలు**

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. జూలై 24న పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# భవన నిర్మాణానికి శంకుస్థాపన



హక్కులు, బాధ్యతలు రెండు కళ్ళై ముందుకు సాగుతున్న 50 ఏళ్ల సుస్థిర ప్రస్థానం యుటిఎఫ్ అని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ ఐవి ఆగస్టు 10న శంకుస్థాపన చేశారు. రాజమండ్రి నగర సమీపంలోని బొమ్మూరు జిపిఆర్ఎస్ సమీపంలోలో జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కే.ఎస్.ఎస్. ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమంది ఉపాధ్యాయ నేతలు త్యాగాల ఫలితం నేటి ఈ యుటిఎఫ్ స్వర్ణోత్సవమన్నారు. ఉపాధ్యాయులంతా ఈ స్వర్ణోత్సవ వేళ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పునరంకితం కావాలని సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యా యుల చైతన్య దీపిక అన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యాయులు క్రమశిక్షణ పోరాట స్ఫూర్తి కలిగి ఉండాలని పేర్కొన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణకుమారి మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోయే యుటిఎఫ్ భవన్ జిల్లాలోని ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా యుటిఎఫ్ కోశాధికారి ఈ వి ఎస్ ఆర్ ప్రసాద్, మహిళా ఉపాధ్యక్షురాలు విజయ్ గౌరి, ఉపాధ్యక్షులు రాంబాబు, జిల్లా కార్యదర్శులు రమేష్, రవిబాబు, వెంకటరమణ, ప్రకాష్, ఎం శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజ, ఎస్పీ మనోహర్, టి.అన్నారాం, ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉన్నత పాఠశాలలో 3500 మందికి పైగా విద్యార్థులతో పాఠశాల కిటకిటలాడుతోందని, ఇంతమంది విద్యార్థులకు 60 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఒక్కో ఉపాధ్యాయుడు 50 మందికి పైగానే విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించి ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. పాఠశాలలో బోధనేతర పనులు ఉపాధ్యాయుల చేత చేయించడం వల్ల బోధనకు ఆటంకం కలుగుతోందని, నాన్ టీచింగ్ స్టాఫ్ను నియమించాలని కోరారు. అలాగే పాఠశాలలకు గ్రాంట్లు కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను విచ్ఛిన్నం చేస్తూ తీసుకొచ్చిన జిఒ 117ను రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలలను 1 నుంచి 5వ తరగతి వరకు యథావిధిగా కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానం ఉండాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షులు కె.సురేష్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు దావీదు, జిల్లా అధ్యక్షులు రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి, ఆర్థిక కార్యదర్శి యెహోషువా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమణి, రాష్ట్ర కౌన్సిలర్ జె. ఎల్లప్ప, జిల్లా కార్యదర్శులు దేవపాల్, నరసింహులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కౌలన్న, రామాంజనేయులు, బి. రాఘవేంద్ర రాజు, చంద్రపాల్, అల్లాబకాష్, భీమేష్, రాజశేఖర్, సుధాకర్, ప్రకాష్, మద్దిలేటి, జి.బాబు, వెంకట్రాముడు, హనుమంతు, బిజి. మాదన్న పాల్గొన్నారు.

# కంకిపాడు మండల కౌన్సిల్



జూలై 29న యుటియఫ్ కంకిపాడు మండల శాఖ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కౌన్సిల్కు పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు హాజరయ్యారు. విద్యారంగం పరిణామాలు అనే అంశం పై ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడు కోవాలని బడుగు బలహీన వర్గాలకు చదువు అందేలా చూడాలని సందేశం ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్య ప్రైవేటీకరణ కాకుండా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు యేసుదాసు, కాత్యాయనీ దేవి, కనక దుర్గ, శాంతకుమారి, సుధాకర్, రాజ్య లక్ష్మిలను ఘనంగా సన్మానించారు.

రాష్ట్ర కార్యదర్శులు కె.ఏ.ఉమామహేశ్వర రావు, ఎస్.పి. మనోహర్లు సందేశాలు ఇచ్చారు. 2024 -25 సంవత్సరానికి కంకిపాడు యూటిఎఫ్ మండల యూనిట్ ఎన్నికలను అధ్యక్షులు కనకారావు, లెనిన్ బాబు వరప్రసాద్లు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా కె.బి.కె.గోపాల్, అధ్యక్షులుగా ఎన్. బుచ్చయ్య బాబు, ఉపాధ్యక్షులుగా ఎల్.వి. వేంకటేశ్వర రావు, పి.డి.మల్లేశ్వరి, కోశాధికారిగా ఎ.పుష్పలతలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.భగీరధి, జిల్లా కార్యదర్శి ఎం.జోగిరాజు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యమ వార్తలు

## తూర్పుగోదావరి

జిల్లాలో పాఠశాలల్లో నెలకొన్న విద్యా సమస్యలు వెంటనే పరిష్కరించాలని తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి జయకర్, ఏ షరీఫ్ అన్నారు. జూలై 23న రాజమండ్రి డిఈఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. వెంటనే జీవో నెంబర్ 117ను రద్దుచేసి జీవో నెంబర్ 55 ప్రకారం టీచర్లను కేటాయించాలని, ప్రీప్రైమరీతో పాటు ఒకటి నుండి ఐదు తరగతులు వరకు ఒకే పాఠశాలగా నడపాలని, రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానాన్ని అమలు చేయాలని, హై స్కూళ్ళలో రెండు మీడియంలలో సమాంత రంగా బోధన నిర్వహించాలని, హైస్కూళ్ళలో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని, మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యలను పరిష్కరిం చాలని, గిరిజన ప్రాంతాల్లో ప్లస్ టు స్కూల్స్ ను ఏర్పాటు చేయాలని, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్ ను వెంటనే విడుదల చేయాలని, కోవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్స్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలని, ఎయిడెడ్ పాఠశాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇతర అంశాలపై వినతి పత్రం సమర్పించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని

# జిల్లాల ప్రాతినిధ్యాలు



అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఈవివి ఎస్ఆర్ ప్రసాద్,జిల్లా కార్యదర్శులు కే రమేష్, సిహెచ్ దయానిధి, రవిబాబు జిల్లా నాయకులు కె.వి.ప్రకాష్, విజయ్ బాబు, ఐ డి కె డి రాజేశ్వరి, చిలుకూరి శ్రీనివాస్, రవి వర్మ, గోపి అప్పారావు, జే వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం

పాఠశాల విద్యారంగంలో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కారం చేయమని కోరుతూ రాష్ట్ర యూటీ ఎఫ్ పిలుపు మేరకు ప్రకాశం జిల్లా యూటీఎఫ్ శాఖ జూలై 23న జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు డి.ఆర్.ఓ.కి 20 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, కోశాధికారి ఎన్ చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వర్లు, ఆర్ నారాయణ, జి హరిబాబు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. జిల్లా పరిషత్ భవిష్యనిధి క్రమబద్ధీకరించి సంబంధిత చందాదారులకు నెల వారి జమలను ఆన్లైన్ ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు నాణ్యమైన సన్నబియ్యం ప్రత్యేకంగా సరఫరా చేయాలని, ఇటీవల కాలంలో మృతి చెందిన ఉపాధ్యాయ కుటుంబాలలో అర్హత గల వారికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించాలని తదితర సమస్యలపై ప్రాతినిధ్యం చేసారు.

కలెక్టర్ ను కలిసిన వారిలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎస్ మణి గండన్, పి సుధాకర్ రెడ్డి, ఎస్ రెహానా బేగం, కె రెడ్డప్ప నాయుడు, ఎస్పీ బాషా, ఎం పార్థసారథి, జె వి.వి సుధాకర్, వంశీకృష్ణ, సురేష్ బాబు, సర్దార్, చిరంజీవి, పెద్దబ్బ రెడ్డి, సారథి, నాగరాజు, బాబు, వడివేలు, గిరి, రమేష్ నాయక్, జబరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కడప

సిపిఎస్ ఉద్యోగులు తమ కాంట్రిబ్యూషన్ నుండి అవసరాల కొరకు పొందే ఉపసంహరణపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని యూటిఎఫ్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. జిల్లా ఉప ఖజానా శాఖాధికారి ఎస్ వెంకటేశ్వర్లు ను ఆయన చాంబర్లో కలిసి అందుకు సంబంధించిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

జిల్లా ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి నిషేధాన్ని ఎత్తివేసి సిపిఎస్ ఉద్యోగులకు పాక్షిక ఉపసంహరణ జరిగే లాగున చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్ నాయకులు బత్తుల చంద్రశేఖర్, గాజులపల్లి గోపీనాథ్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం

ఉపాధ్యాయుల కు సంబంధించిన ఎపిజిఎల్ఐ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూపరిండెంట్ కుళ్లాయప్పను కలిసి యుటియఫ్ జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయుల జీవిత బీమా పాలసీదారులకు సంబంధించిన పాలసీ వివరాలు అప్డేషన్ లేక, అలాగే పాలసీదారులు ఎస్ హాన్స్ మెంట్ చేసిన మొత్తాలకు సంబంధించిన పాలసీ బాండ్లు జారీ కాక చాలామంది పాలసీదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులకు అందవలసిన అన్ని సదుపాయాలు సకాలంలో అందేలాగున చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బారాయుడు సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్ బికె నారాయణ శ్రీనివాసులు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన ప్రారంభం

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలంలో యుటిఎఫ్ కార్యాలయం పైన నూతనంగా నిర్మించిన కామ్రేడ్ లగడపాటి కృష్ణ స్వరూప్ మీటింగ్ హాలును రాష్ట్ర సహాధ్యక్షులు ఏ.ఎన్. కుసుమకుమారి ప్రారంభించారు. తొలుత మండల గౌరవ అధ్యక్షులు ఐ శ్రీనివాస్ రెడ్డి యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. కుసుమ కుమారి మాట్లాడుతూ ఉద్యమ నేతల త్యాగాల ఫలితమే నేడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అనేక సౌకర్యాలకు కారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ద్వారానే సామాజిక న్యాయం పరిరక్షించబడుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రచురణల కమిటీ పూర్వ చైర్మన్ తాండవ కృష్ణ మాట్లాడుతూ చేబ్రోలు మండల కార్యాలయాన్ని ఉద్యమ కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వరరావు కార్యాలయ అభివృద్ధికి ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులు, యుటిఎఫ్ అభిమానులు సహకరించిన తీరును వివరించి అభినందించారు. గుంటూరు




జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కళాధర్ యుటిఎఫ్ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు శివసాంబి రెడ్డి, లగడపాటి కృష్ణ స్వరూప్ సతీమణి కస్తూరి, కుమారుడు వేణుగోపాల్, సోదరుడు కోటయ్య, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి గయాసుద్దొల,మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి నాగేశ్వరరావు వై రమేష్ బాబు,గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కే శ్రీనివాసరావు కార్యదర్శులు కే శ్రీనివాసరావు విజయరాజు, పార్థసారథి యన్. విజయలక్ష్మి, వై.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాష్టారు జి.వెంకటరమణయ్య కుటుంబానికి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి చెక్ పంపిణీ

**నెల్లూరు :** గంగవరపు వెంకటరమణయ్య, ఎస్ జి టి, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, చీమల వారి పాలెం, కలిగిరి మండలం వారు జూలై 26న మరణించారు. వారి కుటుంబానికి నెల్లూరు జిల్లా యుటియఫ్ కుటుంబ సంక్షేమ సంఘం తరపున వారి సతీమణికి రు. 1,25,000ల చెక్కును ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘ కార్యదర్శి కే. నాగిరెడ్డి, కోశాధికారి ఎస్కే. జమీర్ రహ్మద్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ వి.మల్లికార్జున, కలిగిరి మండల ప్రధాన కార్యదర్శి బి. నాగార్జున, కలిగిరి మండల యూటీఎఫ్ సీనియర్ నాయకులు జి. వెంకటేశ్వర్లు, మండల యూటీఎఫ్



పూర్వ అధ్యక్షులు కే.భాస్కర్ రెడ్డి, షేక్ షంషుద్దీన్, ఏఎస్ పేట మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే. ఖాజారంతుల్లా, అసోసియేట్ అధ్యక్షులు ఈ. శ్రీనివాసులు, మండల సీనియర్ నాయకులు బి. ఎద్దలయ్య, జి సుబ్బయ్య, ఎన్. రమణయ్య, పి. వెంకటస్వామి, ఎన్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాష్టారు వరద శశిధర్ కుటుంబానికి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి చెక్ పంపిణీ

కుటుంబ సంక్షేమ సంఘం పక్షాన వరదా శశిధర్ (నెల్లూరు రూరల్ మండలం) కుటుంబానికి సంఘీభావ విరాళం 1,25,000 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి అయిన ఎన్. నవకోటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ, కుటుంబ సంక్షేమ సంఘ కార్యదర్శి కే నాగిరెడ్డి, కోశాధికారి ఎస్.కె. జమీర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి ఎన్. సురేంద్రబాబు, నెల్లూరు రూరల్



మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెండి శీనయ్య, ఎస్. కే. రియాజ్ గార్లు, కోశాధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ వార్తలు

### శ్రీకాకుళం

శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం యుటిఎఫ్ 50వ స్వర్ణోత్సవ వేడుకలు జిల్లా సహాధ్యక్షురాలు బి.ధనలక్ష్మి అధ్యక్షతన జరిగాయి. యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి ఆవిష్కరించారు. 50 సం॥ల కాలంలో యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయుల కోసం, సంఘ అభివృద్ధి కోసం విశేషమైన సేవలు అందించిన మహనీ యులకు నివాళులర్పించడం అయినది.

రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ యూటీఎఫ్ సాధించిన విజయాల గురించి భవిష్యత్తులో యుటిఎఫ్ చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెవీవీ ప్రధాన కార్యదర్శి గొంటి గిరిధర్, కోశాధికారి బి.రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ రవీంద్ర, రాష్ట్ర కౌన్సిలర్లు పి అప్పారావు, ఎం. వాగ్దేవి, జిల్లా కార్యదర్శులు పి మురళి జి సురేష్ అన్నజీ, జి మాధవరావు, పి సూర్య ప్రకాష్, కె.వి శ్రీరామ్ మూర్తి, శాంతి ప్రియ, కె సురేష్, పి.చిన్నారావు, త్రినాధరావు, బి.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం

### విజయనగరం

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఆగష్టు 10న యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు జెఆర్సి పట్నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పతాకాన్ని రాష్ట్ర నాయకులు డి.రాము ఆవిష్కరించారు. అనంతరం డి.రాము మాట్లాడుతూ యుటిఎఫ్ ఏదైతే లక్ష్యం కోసం ఏర్పడిందో ఆ లక్ష్యాన్ని సాధించేందుకు, ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు, పేదలకు ప్రభుత్వ విద్యను అందించేందుకు సామాజిక బాధ్యతగా కృషి చేయాల్సిన కర్తవ్యం ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.విఆర్ కె ఈశ్వరరావు, కోశాధికారి సిహెచ్ భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు కె.ప్రసాదరావు, సిహెచ్ తిరుపతి నాయుడు, జి.రాజారావు, ఎ.శంకరరావు, మహిళా నాయకులు జి. నిర్మల, వి. హేమలత వివిధ మండల నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనకాపల్లి సిఐటియు కార్యాలయం వద్ద యుటిఎఫ్ జెండాను సంఘ గౌరవాధ్యక్షులు నెల్లి సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యను పేదలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం మారుతున్న ప్రతిసారీ ప్రభుత్వ విద్యా విధానాలు మారిపోతున్నాయని తెలిపారు. విద్యా విధానంలో కామన్ సిలబస్ తేవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, కోశాధికారి జోగా రాజేష్, కార్యదర్శులు రమేష్ బాబు, శేషుబాబు, సీనియర్ నాయకులు ఎల్లయ్యబాబు, ఎంవీ అప్పారావు, రాజునాయుడు, సతీష్, శాంతి, కామరాజు, శ్రీను, సలీం, గేదెల శాంతి దేవి, శివప్రసాద్, అజయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజు

ఉపాధ్యాయ ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)కి ప్రత్యేక స్థానం ఉందని ఆ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు వై.విల్సన్‌బాబు అన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా ఆగష్టు 10న యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విల్సన్బాబు మాట్లాడుతూ 50 ఏళ్ల యుటిఎఫ్ ప్రస్థానంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసిందని, చరిత్రలో సుస్థిర స్థానం దక్కించుకుందని తెలిపారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా, మండలాల నాయకులు కవిత, కె.ఆదిరెడ్డి కృష్ణయ్య, వెంకట్ నారాయణ, సీహెచ్, సనాతన 80800 ఎన్.వెంగళరావు, కె. కృష్ణారెడ్డి, కె.చిన్నిబాబు, కె.శ్రీనివాస్, డిపి లింగన్న, కారం సూరిబాబు, సుస్మిత, ఓంకార్, చోడి వెంకటేశ్వర రావు, మంజుల, వెంకటలక్ష్మి, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ

జిల్లాలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. పలు మండల కేంద్రాల్లో యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు కేంద్రాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఉపాధ్యాయ ఉద్యమ నేతలకు ఘనంగా నివాళులర్పించారు.

కాకినాడ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక వి.సూర్యనారాయణరాజు టీచర్స్ హోంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కెవివి. నగేష్ అధ్యక్షతన యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవిచక్రవర్తి, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ మాట్లాడారు. క్యాడర్, మేనేజ్మెంట్, ప్రాంతీయ విభేదాలను అధిగమించి ఉపాధ్యాయులందర్నీ ఐక్య పరచాలనే లక్ష్యంతో అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రస్థానం సాగిందన్నారు. హక్కులు, బాధ్యలు

రెండు నేత్రాలుగా ఎందరో పోరాట యోధులు కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాల్లో అగ్రగామి సంఘంగా యుటిఎఫ్ నిలిచిందన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పివిఎన్. గణేశ్వరరావు, సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి ఎన్.గోవింద రాజులు, జిల్లా కార్యదర్శి వజ్రపు మహేష్, సంక్షేమ పథకం డైరెక్టర్ ఎ. సీతారామరాజుతోపాటు వరహాలుబాబు, రవి శ్రీనివాస్, కెఎంకె మూర్తి, నఫీసా, తౌఫిక్, శ్రీదేవి, సుభద్ర, జహ, మాధురి పాల్గొన్నారు.

**ఏలూరు**

చారిత్రాత్మకవసరంగా ఆగస్టు పదో తేదీ 1974లో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శనివారంతో 50 ఏళ్లు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ ఉత్సవాలు జరుపుకునే సందర్భంగా 51 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, పతాకావిష్కరణను జిల్లా కేంద్రమైన ఏలూరు యుటిఎఫ్ కార్యాలయంలో ఆగిరిపల్లిలో పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పూర్వపు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, టీచర్స్ ఎంఎల్సి షేక్ సాబ్జీ సతీమణి ఉపాధ్యాయులు సుభాని బేగం యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ రుద్రాక్షి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పాటల, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తామని, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ నెల వరకు వివిధ కార్యక్రమాలు, మహాసభలు జరుగుతాయని చెప్పారు. జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆలీ, రాష్ట్ర కార్యదర్శి సుభాషిని మాట్లాడారు. అనంతరం సభ నిర్వహించారు. సభలో అమరజీవులు పూర్వతరం నాయకులకు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జివి.రంగమోహన్, జిల్లా కార్యదర్శి నంబూరి రాంబాబు, ఎస్.సుధారాణి, కె.కమల్‌కుమార్, జిల్లా ఆడిట్ కన్వీనర్ బి.మోహన్రావు, ఆడిట్ కమిటీ సభ్యులు తేరా ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కృష్ణా**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాగాయలంకలోని యుటిఎఫ్ భవనం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ పతకాన్ని సీనియర్ నాయకులు ఏం వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బిజీ గోపాలకష్ట మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులు బాధ్యతల కోసం నిరంతరం పోరాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలో పేతానికి కషి చేస్తున్న ఏకైక సంఘం యుటిఎఫ్ అని తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా ఉంటూ ఉపాధ్యాయుల ఉన్నతికి పాటు పడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివద్ధికి సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ ముందుకు సాగుతున్న సంఘం యుటిఎఫ్ అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షులు పి శ్రీనుబాబు, బి సాంబశివరావు, ఎస్ సురేష్ బాబు, యు శ్రీనివాస్, పి వెంకటేశ్వరరావు, బి హనుమాన్, ఎం శ్రీను, అనిల్, కెవి శేషారావు, డి రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు**

క్రమ శిక్షణ, సమరశీలత కలిగిన నాయకత్వం, కార్యకర్తల వల్లనే రాష్ట్రంలో యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయ ఉద్యమంలో ప్రథమ స్థానంలో నిలిచిందని సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండవీటి జోజయ్య అన్నారు. ఆగష్టు 10న యుటిఎఫ్ స్వర్ణోత్సవ ఆవిర్భావ దినోత్సవాలను బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు తొలుత యుటిఎఫ్ పతాకాన్ని జోజయ్య ఆవిష్కరించారు.

ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలతో పాటు ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత యుటిఎఫ్ కార్యకర్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఏ.ఎన్.కుసుమకుమారి, యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ యం.హనుమంతరావు ప్రసంగించారు.

అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన స్తూపం వద్ద సంఘం కోసం జీవితాలను త్యాగం చేసిన అమర జీవులకు నివాళు లర్పించారు. అనంతరం స్వర్ణోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యుటిఎఫ్ ఆఫీసు నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకూ స్వర్ణోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. ఆదిలక్ష్మి, ఎం. కళాధర్, సీనియర్ నాయకులు కెఎస్వి దుర్గారావు, జి.ప్రభుదాస్, ఎన్. తాండవకృష్ణ, జిల్లా సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, ఎఎల్.శివ పార్వతి, జిల్లా కోశాధికారి ఎమి గయా సుదౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆది నారాయణ, ఎం. గోవిందయ్య జి.వి.ధన లక్ష్మి, కె. కేదార్ నాథ్, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె. ప్రేమ్కుమార్, కె.ప్రభూజీ, జి.జితేంద్ర, షకీలా పాల్గొన్నారు.

**పల్నాడు**

యుటిఎఫ్ 51వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో శనివారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ స్వర్ణోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు పి.ప్రేమ్ కుమార్, జి. విజయ సారధిలు యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని యుటిఎఫ్ శాఖల ఆధ్వర్యంలో స్వర్ణోత్సవాల సందర్భంగా పతకావిష్కరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఉపాధ్యాయులకు నిరంతరం సేవలందిస్తూ విద్యార్థులకు బోధ నలో మేటిగా నిలుస్తూ సామాజిక స్పృహతో యుటిఎఫ్ నిలిచిందని తెలిపారు.

కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం. మోహనరావు, ఎ. భాగేశ్వరిదేవి, జిల్లా కార్యదర్శి కె.ఉషా శౌరి రాణి, షేక్ జమాల్, రాష్ట్ర కార్యదర్శులు ఎం. సుందర రావు, షేక్ ఖాసీం పీరా, వివిధ మండలాల నాయకులు కె.వెంకటేశ్వరరావు,ఓ. కోటేశ్వరరావు, వై శ్రీనివాసరావు, పి. యోనా, షేక్ మస్తాన్ షరీఫ్, పి సత్యానందరావు, ఎస్.కె.మల్లికా బేగం, మేరీ, జి సుధాకర్ రెడ్డి, ఎస్ శివయ్య, కె.వి.నాగయ్య, కె. లక్ష్మీనారాయణ, ఎస్ సి హెచ్ కోటేశ్వరరావు, బి లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆగష్టు 10న యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జెండాను రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు ఆవిష్కరించి మాట్లాడుతూ యుటిఎఫ్ 1974 ఆగస్టు 8న ఆవిర్భవించిందని, యుటిఎఫ్ ఆవశ్యకతను ఉపాధ్యాయులు, ప్రజానీకానికి తెలియజేయాలన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె.ఆదినారాయణ మాట్లాడుతూ యుటిఎఫ్ బలోపేతానికి ఎంతో మంది నాయకులు త్యాగాలు చేశారన్నారు. ఈ 50 సంవత్సరాల ఉద్యమం కోసం పనిచేసిన ప్రతి యుటిఎఫ్ నాయకుడిని గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి డి. వీరాంజనేయులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.రవి, సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, కోశాధికారి ఎన్.చిన్న స్వామి, కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

**నెల్లూరు**

రాష్ట్రంలో ప్రస్తుతం విద్యావిధానం గాడి తప్పిందని, ప్రత్యామ్నాయ విద్యావిధానం రూపొందించి సమాజం ముందు పెట్టి దానిని సాధించేందుకు ఉద్యమిం చాలని ఉపాధ్యాయులకు మాజీ ఎంఎల్సి విఠపు బాలసుబ్రహ్మణ్యం సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో స్వర్ణోత్సవ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

ఈ ప్రారంభోత్సవానికి ముందుగా ఉపాధ్యాయులు గాంధీబొమ్మ సెంటర్ నుంచి అన్నమయ్య సర్కిల్లోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యుటిఎఫ్ జెండాను ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. అనంతరం అక్కడ జరిగిన సభలో బాలసుబ్రహ్మణ్యం మాట్లాడారు. 50 ఏళ్ల చరిత్ర కలిగిన ఉపాధ్యాయ సంఘాలలో, రాష్ట్రంలో యుటిఎఫ్ ఒక పెద్ద ఉపాధ్యాయ సంఘంగా గుర్తింపు పొందిం దన్నారు. విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎన్నో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు మాట్లాడుతూ 1974 ఆగష్టు 10వ తేదిన యుటిఎఫ్ చారిత్రాత్మక అవసరంగా ఏర్పడిందన్నారు.

ఈ కార్యక్రమాల్లో భాగంగా నగరంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. యుటిఎఫ్ అధ్యక్షులు వి.వి శేషులు మాట్లాడుతూ కరోనా సమయంలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శులు కె. పరందామయ్య, సిహెచ్ శ్రీహరి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్వి.సుబ్బారావు, మాజీ జిల్లా సహాధ్యక్షులు జెడ్డా వెంకటయ్య, డి.గోపాల్, సీనియన్ నాయకులు ఎం.వి. చలపతి, రసూల్, జిల్లా సహాధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, కోశాధికారి ఎ.మురళీధరరావు, జిల్లా కార్యదర్శులు ఎన్.సురేంద్రబాబు, ఈ బాలరాగయ్య, జి.దయాకర్ ఉన్నారు.

**చిత్తూరు**

